# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 16, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు










## పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్

### ప్రయాణికులకు ఇక్కట్లు..

### రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

### బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో ఆగిన రైళ్లు

బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మేడ్చల్ మల్కాజిరిగి జిల్లా ఘట్‌కేసార్ మండలం అంకుషాపురం ఎన్‌ఎఫ్సి నగర్ మధ్యలో విశాఖపట్నం నుంచి హైద్రాబాద్‌కు వెళ్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు

2లో...



### మేళ్ళచెరువు శివరాత్రి తిరునాళ్ల జాతరకు ..

## ఏర్పాట్లు సిద్ధం

**మేళ్ళచెరువు, ప్రభాతవార్త :** మేళ్ళచెరువులో సుమారుగా వెయ్యి సంవత్సరాలనుండి దక్షిణ కాశీగా శిరస్సున గంగతో విరాజిల్లుతున్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి పవిత్ర ఆలయంలో మహాశివరాత్రి ఐదు రోజుల కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలకు భారీ స్థాయిలో ఏర్పాట్లను సిద్ధం చేశారు. దేవాలయంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.



ఈనెల 18వ తేదీ శనివారం ధ్వజారోహణం, గణపతిహోమం, సమస్త దేవతల ఆహ్వాన ఉత్సవం, పుణ్యాహవచనం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకమలు, కుంకుమార్చనలు, నిరంతరఅభిషేకములు, శివపార్వతుల కళ్యాణ ఉత్సవం, ప్రభల ఊరేగింపు అనేక సా ంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 19వ తేది ఆదివారం జాతీయ స్థాయి ఎద్దుల పందెములు, రైతు సంబరాలు, సాంఘిక, పౌరాణిక నాటకములు, 20 సోమవారం రాష్ట్రస్థాయి ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, 21 మంగళవారం భజనకోలాటములు, పలు సాంస్కృతిక కార్య క్రమాలు, 22 బుధవారం ఫైనల్ ఎద్దుల పందెములు, ఫైనల్ ఆటలపోటీలు, బహుమతుల ప్రదానోత్సవం, పూర్ణాహుతి, ఉయ్యాలసేవ,

2లో...



## చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం చాలా ముఖ్యం

### చిరుధాన్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :** చిరుధాన్యాలను మార్కెట్ కోసం పండించడమే కాకుండా వాటిని పండించిన రైతులు గ్రామీణ ప్రజల ఆహారంగా తీసుకోవడం అనేది చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సూచించారు. బుధవారం నాబార్డ్ వారి సహకారంతో స్థానిక పిలుపు సంస్థ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రాముఖ్యత వాటికి సంబంధించిన ఆహార పదార్థాలపై శిక్షణ

2 లో..



**నడిగూడెం, ప్రభాతవార్త**

వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి మాసంలో ఎప్పుడూ ఈ రకమైన పగటి ఉష్ణోగ్రతలు చూడలేదంటున్నారు జనం. సహజంగా మహాశివరాత్రి పర్వదినం ముగిసిన తరువాత క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి. ఈ సంవత్సరం మాత్రం వారం రోజులు ముందుగానే ఎండలు భగ్గుమంటున్నాయి. గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగడంతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులే దీనికి కారణమంటున్నారు.

## పెరుగుతున్న.. ఉష్ణోగ్రత

- వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు
- అధిక విద్యుత్ వినియోగం
- శీతల పానియాలకు డిమాండ్



మున్ముందు ఎండలు ఎలా ఉంటాయోనని ఇప్పటి నుండే ఆందోళన చెందుతున్నారు. గత మూడేళ్లుగా ఆశించిన వర్షాలు కురిశాయి. భూగర్భ నీటి మట్టం పెరిగింది. చెరువులు, బావులు నిండాయి. పలుచోట్ల వరదలు కూడా వచ్చాయి. ఈ ఏడాది కూడా ఆశించిన దానికంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో భూమిలోని తేమశాతం పెరిగినందున వేసవిలో ఎండలు తక్కువగా ఉంటాయని ఆశించిన ప్రజలకు ప్రస్తుతం మండుతున్న ఎండలు చుక్కలు చూపిస్తున్నాయి. ఫిబ్రవరిలోనే ఎండలు తీవ్రమవుతాయని ఎప్పుడూ అనుకోలేదంటున్నారు. మూడు, నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ నుండి 35 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదవుతున్నట్లు సమాచారం. రాత్రి 9-10 అవగానే చలి ప్రారంభమవుతుంది. తిరిగి ఉదయం మంచు కురుస్తుంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత ఉంటుంది. వాతావరణ పరిస్థితులు గమనిస్తున్న

2 లో..



## మహాప్రస్థానం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ వెంకట్‌రావు

**సూర్యాపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హిందూ స్మశాన వాటికను మహాప్రస్థానంగా పునరుద్ధరించే పనులను త్వరిగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సూర్యాపేట మున్సిపాలిటి ఆధ్వర్యంలో 3 కోట్ల 59 లక్షలతో నిర్మిస్తున్న మహాప్రస్థానం నిర్మాణం పనులను బుధవారం

2లో...

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జనం ఆందోళన చెందుతున్నారు. పలువురు జ్వరాల బారిన కూడా పడుతున్నారు. దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతున్నారు. ఆ క్రమంలో ప్రజలు మూలనున్న కూలర్లను, ఏసిలను బయటకు తీసి వాడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ఫ్యాన్లను సైతం వినియోగించక తప్పడం లేదు. దీంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. కూలర్లు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఎసిలు విరివిగా వాడుతుండడంతో ఈ నెల విద్యుత్ బిల్లులు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి. మధ్యాహ్నం వేళల్లో కాళ్లకు చెప్పులు లేకుండా నడుస్తుంటే కాలుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఈ రకమైన పరిస్థితి చూడలేదంటున్నారు. బక్కెట్లు, గిన్నెలు, గాబుల్లో పోసి ఉంచిన నీరు సైతం వేడెక్కుతుంది. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను పరిశీలిసే ్త మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఎండ తీవ్రత ఉగ్రరూపం దాలుస్తుందని ప్రజలు భావిస్తున్నారు. మే నెలను తల్చుకుని మరింత ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జ్యూస్ సెంటర్లను అప్పుడే ప్రారంభించారు. ఎ ండ వేడిమికి తట్టుకోలేక నిమ్మరసాలు, జ్యూస్, తాగుతున్నారు. కొబ్బరిబోండాలు, కూల్‌డ్రింక్స్‌కు గిరాకీ పెరుగుతుంది. జ్యూస్ సెంటర్లను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తున్నారు. మినరల్ వాటర్ వినియోగం కూడా పెరిగింది. చలికాలంలో అంతగా బిజినెస్ లేక మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నష్టపోయారు. ఎండ తీవ్రతల కారణంగా గిరాకీ పెరిగింది. ఈ ఏడాది వేసవిలో ఎండలు అసాధారణంగా ఉండే అవకాశం లేకపోలేదని భారత వాతావరణ సంస్థ పేర్కొంటుంది. ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడితే ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు రుతుపవనాలపై ప్రభావం కూడా చూపవచ్చని అంటున్నారు. వాతావరణంలో అనూహ్య మార్పు ్రలతో అకాల వర్షాలతో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఈ వేసవిలో వడగాడ్పుల తీవ్రత కూడా పెరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. సముద్ర జలాలు సైత ం వెచ్చబడితే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో జరగబోయే పరిస్థితులను ఊహించుకుని జనం ఆందోళన చెందుతున్నారు.

## మేళ్ళచెరువు శివరాత్రి తిరునాళ్ల జాతరకు ఏర్పాట్లు సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

ధ్వజా అవరోహణం కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఐదురోజులపాటు రాత్రింబగళ్లు అన్నప్రసాద వితరణకు భారీ ఏర్పాట్లను సిద్ధం చేశారు.

**ఆరోగ్యములను ప్రసాదించే స్వయంభు శివలింగం మహిమ..**

ఆలయంలో స్వయంభువుగా వెలిసిన శివలింగం పైభాగంలో నాలుగు చేతివేళ్ళ పట్టే రంధ్రం నుండి ఆలయ అర్చకులు చేతితో తీస్తా ఉంటే నిరంతరం గంగాజలం వస్తూ ఉంటుంది. అట్టి పవిత్ర గంగాజలాన్ని భక్తులు శిరస్సు నఅర్చకులతో గంగాజలాన్ని చల్లినచో అట్టి గంగాజలాన్ని తీర్థంగాస్వీకరించినచో స్వయంభు శివపార్వతులు భక్తులందరికీ మంచి ఆరోగ్యములు ప్రసాదిస్తున్నట్లుగా లక్షలాది మంది ప్రతినిత్యం నమ్ముతున్నారు. స్వయంభు శివలింగంవెయ్యి సంవత్సరాలనాడు ఒక్క బొట్టుతో వెలిసిన శివలింగం నేటికి ఐదు బొట్లు పెట్టే విధంగా శివలింగం పెరుగుతూ వచ్చింది. ఇప్పటికి 6వ బొట్టు ప్రారంభమైంది. శిరస్సు న గంగతో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న స్వయంభు శివపార్వతులను దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాలనుండి లక్షలాది మంది భక్తులు వచ్చి భక్తి శ్రద్ధలతో దర్శించుకుంటారు.

**ముగ్గురు మంత్రులు రాక...**

శివరాత్రి జాతర కార్యక్రమాలలో 19వ తేదీన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, 20న గిరిజన సంక్షేమశాఖమంత్రి సత్యవతి రాథోడ్, 22న ఐటి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వస్తామని హామీ ఇచ్చారు. ఈ ఐదు రోజుల కార్యక్రమాలలో మంత్రులతో పాటు స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు, పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి ప్రతిరోజు కార ్యక్రమాలలో పాల్గొంటారు. ఐదు రోజుల భారీతిరునాళ్ల జాతరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, జాతర కమిటీల సభ్యులు,ఆలయధర్మకర్తలు, వివిధ స్వచ్ఛంద సేవాసంస్థలు, గ్రామపెద్దలు భక్తులందరికీ సౌకర్యాలు కల్పించేందుకు, తిరునాళ్ల జాతర విజయవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ జాతర సందర్భంగా గ్రామంలోని 6వేల కుటుంబాల వారు ప్రతి ఇంటిని శుభ్రపరుచుకుంటూ రంగులు వేసుకుంటున్నారు. జాతరలో ప్రతి ఇంటి నిండి బంధువులతో ప్రతి ఇల్లు మేళ్ళచెరువు గ్రామం అంతా బంధుమిత్రులతో, శివనామస్మరణతో కళకళలాడుతూ మెండుగా ఉంటుంది.

# యాసంగికి ముందస్తు ప్రణాళిక సిద్ధంగా ఉండాలి

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఏప్రిల్ మాసంలో ప్రారంభం కానున్న యాసంగి సీజన్ 2022- 23 ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాలశాఖ, వ్యవసాయశాఖ, మార్కెటింగ్,సహకార శాఖ, రవాణా శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన యాసంగి సీజన్ 2022 -23 ఏప్రిల్ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు కార్యాచరణతో అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ అంచనా మేరకు జిల్లాలో సుమారు 5 లక్షల 31 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా, 13లక్షల 27 వేల 500 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగిందని, ఇందులో 10 లక్షల 62 వేల మెట్రిక్ టన్నుల దిడ్డు రకం వరి ధాన్యం, 2 లక్షల 65 వేల 500 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారని తెలిపారు. ఉత్పత్తి అయిన ధాన్యంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి జిల్లా



గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ లు చర్చించు కొని,అనువైన ప్రదేశంలో కొనుగోలు కేంద్రలు ఏర్పాటుకు జాబితాను పంపించాలని సూచించారు. గన్ని సంచులు సేకరించుకోవాలని, ఇప్పటికే 70 లక్షల గన్ని సంచులు అందుబాటులో ఉన్నవని,ఇంకా రెండు కోట్ల గన్ని సంచులు అవసరం ఉందని,గన్ని సంచులు సమకూర్చు కోవాలని పౌర సరఫరాల డి.యం.ను ఆదేశించారు. వానాకాలం సీజన్ లో ఎంపిక చేసిన పదిమంది కాంట్రాక్టర్లు యాసంగి సీజన్లో కూడా కొనసాగుతారని, అవసరమైన లారీలను ధాన్యం రవాణా కు సరఫరా చేయాలని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కలిగించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కు తేదీల వారీగా రద్దీ లేకుండా రైతులకు వ్యవసాయ శాఖ కూపన్లు జారీ చేయాలని ఆదేశించారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమశాతం పరిశీలన చేయుటకు వ్యవసాయ విస్తరణ అధికారులను కొనుగోలు కేంద్రాలలో నియమించాలని వ్యవసాయ శాఖ అధికారిణి ఆయన ఆదేశించారు. వ్యవసాయశాఖ ఏఈఓ ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి సర్టిఫికెట్ జారీ చేసిన తర్వాతనే కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంను ట్యాగ్ చేసిన మిల్లుకు కేటాయించిన పరిమాణం మేరకే పంపించాలని సూచించారు.రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చినప్పుడు దాన్యంతో పాటు రైతుల నుండి అవసరమైన డాక్యుమెంట్లు ఆధార్ కార్డు పట్టా దార్ పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ నంబర్ జిరాక్స్ కాపీలు తీసుకొనివెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ లు నిర్వహించాలన్నారు. అకాల వర్షాలు నేపథ్యంలో టార్పలిన్స్, ధాన్యమును భద్రపరుచుటకు ఏర్పాట్లు చేయాలని, ఎలక్ట్రానిక్ కాంటాలు, వేయింగ్ మిషన్స్, మాచర్స్ మీటర్స్, ప్యాడీక్లినర్స్,ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారిని ఆయన ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని, పౌర సరఫరాలశాఖ డి.ఎం.నాగేశ్వర్ రావు,వ్యవసాయ శాఖ జె.డి.సుచరిత, మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి,నల్గొండ,మిర్యాలగూడరైస్ మిల్లర్ల ప్రతినిధులు యాదగిరి,రమేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు

## పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్

**(మొదటి పేజీ తరువాయి..)**

తప్పింది. ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దీంతో మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌నుంచి వెళ్లాల్సిన భాగ్యనగర్, నారాయణాద్రి, నర్సాపూర్, పద్మావతి, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు పలు గూడ్స్ రైళ్లు ఆగిపోయాయి. గమ్యస్థానానికి చేరాల్సిన ప్రయాణికులు ట్రైన్లు ఎప్పుడు కదులుతాయో తెదెలియక వేచి చూసి చూసి, ఉండలేక ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వాహనాలు ద్వారా ఇక్కట్లు పడుతూ వెళ్లారు. ఆగిన ట్రైన్లను రైల్వే అధికారులు పంపించే ప్రయత్నం చేశారు.

## యాదగిరిగుట్టకు నేడు మంత్రులు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డి రాక

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 16వ తేదీ గురువారం ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. అనంతరం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సమావేశానికి హాజరు కానున్నట్లు చెప్పారు. పట్టణంలో సుమారు ఐదెకరాల్లో నిర్మించనున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర హెల్త్ మినిస్టర్ తన్నీరు హరీష్‌రావు, పవర్ మినిస్టర్ గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిలు గురువారం యాదగిరిగుట్టకు వస్తున్నారని, నిర్మాణానికి శంకుస్థాపన జరిపిన అనంతరం స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన హాల్‌లో తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ స్థాయి సమావేశానికి మంత్రులు, విప్ హాజరవుతారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ఎంపీటీసీలు, మదర్ డైరీ చైర్మన, డైరెక్టర్లు, పీఏసీఎస్ ఏఎంసీ చైర్మన్ అండ్ డైరెక్టర్లు, రైతు బంధు సమితి మండల, గ్రామ కన్వీనర్లు, అన్ని విభాగాల మండల అధ్యక్షులు, యువజన విద్యార్థి, సోషల్ మీడియా, రైతు బంధు,మహిళ, కార్మిక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సెల్ విభాగాల అధ్యక్షులు, మండల, జిల్లా పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గొంగిడి సునీత కోరారు.

## చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం చాలా ముఖ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

సంవత్సరముగా గుర్తించడంతో మనమంత చిరుధాన్యాల ప్రాముఖ్యతను వాటిలో గల పోషకాలపై అవగాహన పెంచుకొని పండించు .. తిను .. తినిపించు .. అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకుపోవాలని తెలిపారు. నాబార్డ్ డీడీఎం వినయ్‌కుమార్ మాట్లాడుతూ .. పిలుపు సంస్థ చాలా కాలంగా చిరుధాన్యాలపై పనిచేయడాన్ని గుర్తించి ఎంతడీపీ కార్యక్రమాన్ని ఇచ్చామని, దీనిని విజయవంతంగా పూర్తి చేస్తారనే నమ్మకాన్ని వ్యక్తపరిచారు. గ్రామ్య సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ రుక్మిణి, డీడీఎస్ ప్రతినిధి కృష్ణవేణి పిలుపు సంస్థ చే స్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ జాతీయ స్థాయిలో మిల్లెట్ నెట్వర్క్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా మిల్లెట్ సిస్టర్స్ నెట్వర్క్‌లను విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పిలుపు సంస్థ చేస్తున్న వ్యవస్థాపకులు ఎం.జనార్ధన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. చిరుధాన్యాలకు మద్దతు ధర, మార్కెట్ సదుపాయము, ప్రజాపంపిణీ వ్యవస్థ, అంగన్‌వాడీ, పాఠశాలలో చిరుధాన్యాల ఆహారాన్ని అందించే విధంగా ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఇంచార్జ్ డీవో నీలిమ, ఏడీఏ పద్మావతి, ఏవో సుజాత, డాట్ సెంటర్ అనిల్, మధు, స్థానిక సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, తహసిల్దార్ ధర్మయ్య, కిసాన్ మిత్రకిరణ్, కొండలు, నవభారత్ యూత్ అసోసియేషన్ కరుణ్, స్వర భారతి, పిలుపు సంస్థ సిబ్బందితో పాటు 30 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు.

## మహాప్రస్థానం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి. రామానుజులరెడ్డిని పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహాప్రస్థానం మొత్తం కలియతిరిగి పనులను పరిశీలించిన కలెక్టర్ నాణ్యతలో రాజీ లేకుండా నిర్మాణ పనులు



చేపట్టాలని, మార్చి నెలాఖరు వరకు మహాప్రస్థానం పనులు పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ కమీషనర్ పి. రామానుజులరెడ్డి, ఈఈ జికెడి ప్రసాద్, ఏఈ సుమంత్, మున్సిపల్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 15:**
ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 88 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈపథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ మాలే



అరుణసత్యనారాయణరెడ్డి, ఎంఆర్వో మంగ, కూరాకుల వెంకటేశ్వర్లు, రామలింగయ్య, చెరు పల్లి ముత్యాలు, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకన్న, నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, చాపల సైదులు, రావుల లింగయ్య, సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల గోనే నరేందర్‌రెడ్డి, రాము, వెంక టేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, బిళ్లకంటి శ్రీను, రాములు, చారి, మర్రి మధు, దుర్గారావు, హుస్సేన్, తిరుమలేష్, ఎల్లయ్య, నర్సింగ్ శ్రీను, నరేష్, అచల్, ఎంపీటీసీలు, సర్పంచ్ , అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామికళ్యాణమహోత్సవ పోస్టర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 15:**



అనుముల మండలం పేరూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ స్వయంభూసోమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పోస్టర్‌ను ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, పోషం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, దొరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐ అంజనేయులు, రామలింగయ్య, రవినాయక్, రాములు, నాగరాజు, రావులపాటి వెంకటయ్య, శోభన్‌బాబు, దేవాలయ ఈవో వెంకటరమణ, ఆలయ ధర్మకర్త భాస్కర్‌రావు, యడవల్లి శంకర్, గార్లపాటి ఎల్లయ్య, నిరంజన్, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అరోగ్య భద్రతకు భరోసా సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 15:**
పేద ప్రజల అరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ భరోసాగా ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో వివిధ గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు 15,45,000 రూపాయల విలువల గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, రామలింగయ్య, చెరుపల్లి ముత్యాలు, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకన్న, నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, రావుల లింగయ్య, సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల గోనే నరేందర్‌రెడ్డి, రాము,



వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బిళ్లకంటి శ్రీను, రాములు, చారి, మర్రి మధు, దుర్గారావు, హుస్సేన్, తిరుమలేష్, ఎల్లయ్య, నర్సింగ్ శ్రీను, నరేష్, అచల్, ఎంపీటీసీలు, సర్పంచ్ , అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 15:**



తెలంగాణ ప్రభుత్వ అదేశాల మేరకు హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అల్పాహారాన్ని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈఅవకాశాన్ని ఉపయో గించు కొని విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందజేస్తూ అదనంగా 10వ తగతి విద్యార్థుల కోసం ఈకార్య క్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి రాజరమేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణలో సబ్బండ కులాల వాటా ఎంత

## : డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు విశారధన్ మహారాజ్

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 15:**
తెచ్చుకున్న తెలంగాణలో సబ్బంద కులాల వాటా ఎంత అని ప్రశ్నించడానికే పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రను చేపట్టినట్లుగా డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. మంగళ వారం రాత్రి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర హాలియా పట్టణానికి చేరుకున్న సందర్భంగా శిలాఫలకం, డీఎస్‌పీ జెండాను అవిష్కరించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిపీఠం ఎక్కింది రెడ్డి, వెలమ కులస్తేలేనని వందకు పందిమంది లేని అగ్రకుల దొరలు తెలంగాణను ఏలుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. నూటికి 90 శాతం ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఈరాష్ట్రాన్ని పరిపాలించాలని అట్టడుగు వర్గాలను అధికారంలోకి తీసుకువచ్చే వరకు తమ పోరాటం అగదని స్పష్టం చేశారు. సబ్బండ కులాల అందరం కలిసి మన ఓట్ల మనం వేసుకొని మన



రాజ్యాన్ని సాధించుకుందామని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కోరారు. కార్యక్రమంలో తరారి రాంబాబు, అంతయ్యయాదవ్, కాకునూరి నారాయణగౌడ్, బాబురావునాయక్, బందిలి పెదసైదులు, బాలరాజు యాదవ్, కట్టెబోయిన అనిల్‌కుమార్, చెరుపల్లి ముత్యాలు, కృష్ణ, సురభి రాంబాబు, రామలింగయ్య, దుండిగల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# హాథ్‌సే హాథ్ జోడో యాత్ర

## ....పాల్గొన్న ఎంపిపి రేఖ శ్రీదర్‌రెడ్డి



**కొండమల్లేపల్లి.15 ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
ఏఐసిసి అధినేత రాహుల్‌గాంధీ తలపెటిన భారత్‌జోడో యాత్రలో భాగంగా మాల్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి,మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధవారం హాథ్‌సే హాథ్ జోడో పాదయాత్ర చేపట్టారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి వైస్ ఎంపిపికాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రామవత్ జగన్ నాయక్, ఉప సర్పంచ్‌లు ముడవత్ మంగ్య,ఏకుల సురేష్, ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి.ఖదీర్, యువజన కాంగ్రెస్ నాయకులు రామవత్ సేవానాయక్, పెద్దిసెట్టి మహేందర్,కార్తీక్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి

**చందంపేట,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
చందంపేట మండలం తేలేదేవరపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమానికి ఎంపిపి పార్వతి చందు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు కంటి సమస్యలు ఉన్నవారు ఈ కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైనవారికి కంటి అద్దాలు, ఔషధాలు ఉచితంగా అందజేస్తారని , గ్రామంలో 18 సంవత్సరాలు పైబడినవారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాప నాయక్, డాక్టర్ చందునాయక్, సుభాష్, లక్ష్మయ్య, గోవర్ధన్, బచ్చాలు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రహరీ గోడ కూల్చివేత

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 15:**
ప్రభుత్వ భూమిలో 500 మీటర్లను అక్రమించుకొని నిర్మించిన ప్రహరీ గోడను రెవిన్యూ అధికారులు బుధవారం కూల్చివేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మంగా మాట్లాడుతూ ఇబ్రహీంపేట రెవిన్యూ గ్రామ శివారులో సర్వే నెంబర్ 286లో ప్రభుత్వ భూమి అక్రమణ చేశారని ఫిర్యాదు చేయడంతో బుధవారం అట్టి సర్వే నెంబర్‌లోని ప్రదేశాన్ని పరిశీలించి విచారణ చేయగా అనన్య లే అవుట్ యజమాని సుమారు 500 మీటర్ల మేర భూమిని అక్రమించుకొని ప్రహరీ గోడను నిర్మించాడని ఇట్టి ప్రహరీ గోడని జేసీబీ సహాయంతో రెవిన్యూ సిబ్బంది తొలగించినట్లు పేర్కొన్నారు.


**IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**O.S. No. 2731 OF 2019**

Between:
**Sri Vuppala Santosh,** S/o Vuppala Sudhakar, aged 34 Years, Occ: Business, R/o 14-6-355, Chudibazar Jain Mandir Lane, Hyderabad City, Telangana. ...Plaintiff

AND

**Mandula Ashok S/o Mandula Kistaiah,** Occ: Buss, H.No. 42-27/1/D, Anjaya Nagar, Kukatpally-37, H.No.2-59/57, Singaram (V), Atmakur (M), Nalgonda. ...Defendant

To,
**Mandula Ashok S/o Mandula Kistaiah,** Occ: Buss, H.No. 42-27/1/D, Anjaya Nagar, Kukatpally-37, H.No.2-59/57, Singaram (V), Atmakur (M), Nalgonda.

Whereas, the above named Plaintiff has filed the above suit against you for Recovery of **Rs.3,13,000/-** (Rupees Three Lakhs Thirteen Thousand Only)

Take Notice that, the above suit stands posted to 24.02.2023 for your appearance in the said Court at 10.30 A.M. If you fail to appear in the above said Court either in person or through Advocate, the suit will be heard and decided Ex-parte.

//BY ORDER OF THE COURT//

**Sd/- M/s. P. PRABHAKAR**
**Advocate**
Flat No.411, Patabhi Towers, Opposite Saptagiri Theatre, RTC Cross Road, Hyderabad-500020.
**Counsel for Plaintiff**

## ఉపాధి హామీ పనులు కల్పించాలి

*మునగాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని ఉపాధి హామీ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ఖచ్చితంగా పేదలకు, కూలీలకు పని కల్పించే ఉద్దేశ్యంతో ఉండాలని, అంతే కానీ తూతూ మంత్రంగా చేయకూడదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు నిధులు కుదించి చట్టాన్ని నిరీ ర్యం చేసే దశగా పనిచేస్తుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు హెచ్చింది ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని ప్రయత న్నం చేస్తుందని వారన్నారు. ముఖ్యంగా కూలీలకు నాటు, కోత యంత్రాలు వచ్చిన తరువాత పని దినాలు లేక ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని, వాటిని నివారించడానికి ఈ చట్టం ఉన్నదని, దీనిని పకడ్బందీగా గ్రామాల్లో ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శి పనులు కల్పించాలని, వేసవిలో ఈ వలసలు నివారించాలని కోరారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

*అనంతగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నేడు మండలంలో పర్యటించ నున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ అన్నారు. మండల పరిధిలోని చనుపల్లి గ్రామ ఉపసర్పంచ్ గరిడేపల్లి సైదులు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమ క్షంలో చేరనున్నాయి. గరిడేపల్లి సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో స్వచ్ఛంధంగా చేరుతున ్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబి ్ధదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చు ండూరు వెంకటేశ్వర్లు, పలువురు గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు, సింగిల్‌విండో చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొననున్నారు.

## మేళ్లచెరువు జాతరకు ప్రత్యేక బస్‌లు

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఈ నెల 18న మేళ్లచెరువు, ముక్త్యాలకు ప్రత్యేక బస్ సర్వీస్‌లు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. కోదాడ బస్టాండ్ నుండి మేళ్లచెరువుకు ప్రతి 20 బస్సులు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు నడపనున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ పాత బస్టాండ్ నుండి మేళ్లచెరువుకు 10 బస్సులు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు నడపనున్నట్లు తెలిపారు. కోదాడ నుండి ముక్త్యాలకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్ చొప్పున నడపనున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఆర్‌టిసి బస్సులో సురక్షితంగా ప్రయాణించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

*అనంతగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి జరిగి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా శివాలయంలో గణపతి పూజ, స్వామి వారికి ఏకవారా రుద్రాభిషేకం, విశేష పూజా కార్య క్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

*చిట్యాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మున్సిపల్ పరిధిలోని ఇండ్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ పిల్ల కోసం ఈ నెల 16 నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ ్చని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం మార్కెట్ కమిటీ చైర ్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామిలతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. స్వంత ఇల్లు లేని నిరుపేదలకు వారి కల నిజం చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకువచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు బృహత్తర పథకమన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక చొరవతో



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తి చేసి పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపాలిటగీ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ధరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు. స్వంత ఇల్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కరపత్రాల ఆవిష్కరణ

*మునగాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రేపాల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మోత్స వాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆవిష ్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపాల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను మండలంలోని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ పొనుగోటి రంగా,, సర్పంచ్ పల్లి రమణా వీరారెడ్డి, ఎంపిటిసి బత్తుల ఉష శ్రీనివాస్, ఉపసర్పంచ్ గండు జ్యోతి ఉపేందర్, పల్లి ఆదిరెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, గవిని పెద్ద లక్ష్మీనరి ్సంహ, వార్డు సభ్యులు బత్తుల నర్సయ్య, చిట్యాల రమేష్, తోకల పార్వతి, సైదులు, గ్రామ పెద్దలు బెజవాడ సీతారాములు, సారిక చిన్నరామయ్య, మొగిలిచర్ల వెంకటేశ్వర్లు, పాముల రాఘవేందర్, రావు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

*అనంతగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ రఘునాధస్వామి దేవాలయ చతుర్థ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వంగీపురం పవకుమార్ ఆచార్యులు, భక్తుల సమక్షంలో వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నిర్మలాదేవి దంపతులు, గ్రామ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు, వేనేపల్లి మనోహర్, నాగప్రియ దంపతులు, వేనేపల్లి చిన్న వెంకటేశ్వర్లు, సరోజిని దంపతులు, కొండపల్లి వాసు, రామకృష్ణ, కోదాటి హితేష్, యరసాని మన్మధకుమార్, రమ దంపతులు, ఆలయ ఈవో వెంకటచలపతి, శంభిరెడ్డి, ఆలయ అర్చకులు రాఘవాచార్యులు, ఆలయ సిబ్బంది శ్రీధర్, పాలిక బాబు, గరిడేపల్లి బాబు, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర ్భంగా ఉత్సవ మూలమూర్తులకు అభిషేకాలు, అలంకాలు, అర్చనలు చేశారు.

## ఎల్‌వోసి చెక్కు అందజేత

*చిట్యాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

పట్టణంలోని 10 వార్డుకు చెందిన మంచాల మల్లయ్య గత కొద్ది రోజుల క్రితం జాతీయ రహదారిపై ప్రమాదానికి గురై హైద్రాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి స్పందించి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు తెలపడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్ష రూపాయల ఎల్‌వోసి చెక్కును బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యచక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిలివేరు శేఖర్, జయ్యారపు శివప్రసాద్, దాసరి నరసింహ, మంచాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సాయి మందిరానికి రూ. 26 వేలు విరాళం

*నడిగూడెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మునగాల మ ండలం కృష్ణానగర్ గ్రామానికి చెందిన వీరంరెడ్డి వెంకటరెడ్డి మమత దంపతులు రూ. 26,321 విరాళంగా బుధవారం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. అదే విధంగా రిటైర్డ్ ఎంఈవో కట్టెకోల యాదగిరిరావు, భారతి దంపతులు రూ. 50 వేలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపే ందర్, పసుపులేటి భిక్షం, మహేష్ తదితరుల పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 27, 28 తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహాం కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్యుల జీవనం అధ్వాన్నంగా తయారైందన్నారు. మాదిగలంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ మేరకు గ్రామాల్లో కరపత్రాలు, పోస్టర్లతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, మాదిగలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చటట ం పటిష్టంగా అమలుపరచాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలని, జనాభా ప్రకారం మాదిగలకు రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలన్నారు. పెద్ద సంఖ్యలో మాదిగలు మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ట్యాంక్ బండ్‌పై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలి

*చిట్యాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై మాజీ ఎంపి ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలని, సూర్యాపేట జిల్లాకు ఆయన పేరు పెట్టాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగ సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మభిక్షం 101వ జయంతి సందర్భంగా చిట్యాల కనకదుర్గ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో తనదైన శైలిలో ధర ్మభిక్షం పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్‌కె షరీఫ్, నాయకులు మేకల భిక్షం, దేశగాని బాలరాజు, శంకరయ్య, బుస్సు అంజయ్య, కూనూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి గిరిజనులపై అమితమైన ప్రేమ ఉంది

తుర్కపల్లి, ప్రభాతవార్త :

గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిధిగా జిల్లా సహకార సంఘం చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి గిరిజనులపై అంతులేని ప్రేమ ఉందని చెప్ప డానికి సంత్‌లాల్ జయంతిని అధికారకంగా నిర్వహించడమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బీర్ల అయిల్లయ్య, బిజేపీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, జడ్పీవైస్ చైర్మన్ బీకు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల, రవీందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ యువ నాయకులు గట్టు తేజస్వీనిఖిల్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, సత్యనారాయణ వెన్నుకుచ్చి రామ్మోహన్‌శర్మ, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు ధనవాత్ శంకర్‌నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు హరినాయక్, బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొంద లక్ష్మీనారాయణగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ బద్దునాయక్, మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ధర్నాకు తరలిరావాలి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



పంచాయితీ సిబ్బంది పాదయాత్రకు మద్దతుగా ఈ నెల 20న సూర్యాపేట కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాకు పంచాయితీ కార్మికులు యూనియన్లకు అతీతంగా అందరు తరలిరావాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాదాకృష్ణ, సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, సంఘం జిల్లా అధ్యక్షులు దనియాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పెరుగుతున్న నిత్యావసరాలకు అను గుణంగా నెలకు 26000 వేల రూపాయలు ఇవ్వాలని, 51 జీవో రద్దు చేయాలని, కారోబాడ్, బిల్ కలెక్టర్, ఎలక్ట్రీషియన్, అటెండర్, వాచ్‌మెన్ పోస్టులు ఇవ్వాలని, కార్మికుల ఆత్మగౌరవం కోసం జరిగే పాదయాత్రలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమవేశంలో సంఘం మండల అధ్యక్షులు రణపంగ వెంకటయ్య, కార్యదర్శి నకిరేకంటి నర్సయ్య, సిబ్బంది విగ్నేష్, నాగరాజు, లచ్చయ్య, గోపయ్య, సైదులు, సత్యం పాల్గొన్నారు.

## కామ్రేడ్ ధర్మబిక్షం సేవలు నేటి తరానికి స్ఫూర్తి

తుంగతుర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సరమయోధుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని దర్మబిక్షం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని ఆయన నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దర్మబిక్షం 101వ జయంతిని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బొంకురి శ్యాంసుందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆయన రగిలించిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, ఎమ్మెల్యేగా ఎంపీగా ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు మల్లెపాక లక్ష్మయ్య, నర్సయ్య, నజీర్, సతీష్, ఆంద్రయ్య, బాలకృష్ణ, మురళి, వీరస్వామి, ఎల్లయ్య, మల్లయ్య, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏపూర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఏపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా మోనా, ఎండీఓగా మనోజ్, ఎంఈఓగా రియాజ్, హెచ్ఎంగా షహజాద్, విద్యా కమిటీ చైర్మన్ గా నవీల అఖిలాష్ తదితరులు వారి వారి పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాఫర్‌షా అలీ, ఉపాధ్యాయులు రేణుక పద్మ, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవ్యం

తుంగతుర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



సంతు సేవాలాల్ మహారాజ్ బంజారా, లంబాడాల ఆరాధ్య దైవ్యం అని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్యలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవుని గుట్టతండా గ్రామపంచాయితీలో మహారాజ్ 284వ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాదన వారి సామాజిక సాంస్కృతిక జీవన విధానం కాపాడడం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

## వేసవిలో మంచినీటి సమస్యలను పరిష్కరించాలి

నూతనకల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



వేసవి సమీపిస్తుండడంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తాగునీటి సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, డీఈఈ శ్రీకాంత్, ఎంపీడీఓ ఇందిరా, ఏఈఈ అశోక్, ఏఈఈ గుండురావు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మల్లిపార్జున్ వర్కర్స్, మిషన్ బగీరథ లైన్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

అడ్డగూడురు ప్రభాతవార్త:



మండలంలోని ధర్మారం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చీకటిలో నుండి వెలుగు దారిలో నడిపేందుకు తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ శీలం జ్యోతి, ఎంపీటీసీ ఉపేంద్ర, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మంచినీటి సమస్యలను పరిష్కరించాలి

### ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్



అర్వపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు పరిష్కరించాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం తాగునీటి సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో నీటి ఎడది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీకాంత్, ఎంపీడీఓ ఉమేష్, ఎంపీఓ సందీప్, ఏఈఈ మహేష్, ఏఈఈ అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు మల్లిపార్జున్ వర్కర్స్, మిషన్ భగీరథ లైన్ మెన్స్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

గుండాల, ప్రభాతవార్త :

గుండాల మండల పరిధిలోని రామారం గ్రామంలో చనిపోయిన వంగాల అంజయ్య కుటుంబసభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ ఖలీల్, నాయకులు లక్ష్మయ్య, రంగారెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్‌క్లబ్ వారి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

మద్దిరాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో లైన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను జిల్లా గవర్నర్ తీగల మనోహర్‌రావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్‌క్లబ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెంబర్ రణం చంద్రశేఖర్, ఆర్‌సీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్‌సీ హనుమంతరావు, క్లబ్ ప్రెసిడెంట్ రమేష్, ఆర్‌సిమ్ నెంబర్ నూకల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి దాడి చేసిన సీఐని సస్పెండ్ చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిఎస్పీ కార్యాలయం ముందు ధర్నా

దేవరకొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళా రైతు మావిళ్ల వరమ్మపై డిండి సీఐ పరుశరాం వ్యవహరించిన తీరుపై బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో డిఎస్పీ కార్యాలయం ముందు గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, టీపీసీసీ సభ్యులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భూవివాదంలో గ్రామానికి చెందిన కొంతమంది పై డిండి పోలీస్ స్టేషన్‌లో మావిళ్ల వరమ్మ ఆమె వారిపై అక్రమ కేసులు పెడుతూ పలుమార్లు అకారణంగా పోలీస్ స్టేషన్‌కి పిలిపించిన సీఐ అసభ్యంగా ప్రవర్తిస్తూ, బెదిరిస్తూ మహిళ్ల వరమ్మ ఆమె భర్త హన్మయ్య ఈ నెల 5న పిర్యాదు చేస్తే పట్టించుకోకుండా



తిరిగి వారిపై అక్రమ కేసులు పెడుతూ పలుమార్లు అకారణంగా పోలీస్ స్టేషన్‌కి పిలిపించిన సీఐ అసభ్యంగా ప్రవర్తిస్తూ, బెదిరిస్తూ మహిళపై దాడి చేసిన సీఐ తీరును విమర్శించారు. రక్షక బటులే నేడు భక్షించే పరిస్థితికి చేరారని మండిపడ్డారు. ఒక మహిళ అన్న ఇంగిత జ్ఞానం లేకుండా అనుచితంగా వ్యవహరించాడని ధ్వజమెత్తారు. బాధితురాలి రవికను లాగేసి బూటు కాలుతో తన్ని దారుణంగా ప్రవర్తించారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితి నేడు దేవరకొండ నియోజకవర్గంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవరకొండ ప్రాంతంలో ఒక మహిళను బూటు కాలితో తన్నిన చరిత్ర సీఐ పరశురాందని వ్యాఖ్యానించారు. ఇంతకుమందే ఓ గిరిజన రైతుని వేధించడంతో గుండెపోటుతో మరణించాడు అన్నారు. అయినా సీఐ తీరు మారలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. సీఐపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఇప్పటికైనా సీఐ పరశురాం పై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సీఐ ఉంటే పోలీస్ వ్యవస్థపై నమ్మకం కోల్పోవాల్సి వస్తుందని వారు తెలిపారు. అనంతరం డీఎస్పీ నాగేశ్వరరావుకు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధితురాలి కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న యువకుడు మృతి

కొండమల్లేపల్లి.15 ఫిబ్రవరి,ప్రభాతవార్త: క్షణికావేశంలో పురుగుల మందు సేవించిన యువకుడు చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన దాసరి కొండల్,మంగమ్మల కుమారుడు సాయి(21) మూడు రోజుల క్రితం తల్లిదండ్రులు గొడవపడుతుండగా వద్దని వారించాడు.అనంతరం సాయి తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో పురుగుల మందు సేవించాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే దేవరకొండలో ప్రథమ చికిత్స చేయించారు.మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# సెలవుల్లో ప్రస్తుత ఎంపీటీసీ

## 15 రోజులైనా ఇదే తంతు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



పెన్‌పహాడ్ మండల ఎంపీటీసీగా నరేష్ గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా నరేష్ వ్యక్తిగత కారణాలతో ఈ నెల ఒకటవ తారీకు నుండి సెలవులలో ఉన్నాడు. అయితే గ్రామాల్లో సమస్యలు గుర్తించి గ్రామాల్లోని ప్రజాప్రతినిదులను పంచాయితీ కార్య దర్శులను సమన్వయం చేస్తూ మండలం లోని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడంలో ఎంపీటీసీ కీలకం కావడం తెలిసిన విషయమే కానీ గత 15 రోజులుగా ఎంపీటీసీ సెలవుల్లో ఉండగా సెలవు పెట్టిన మరుసటి రోజు నుండే ఉన్నతాధికారులు అర్హులైన వారికి ఇంచార్జి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది. అయినా ఇంతవరకు ఎవరికి అప్పగించకపోవడంలో అంతర్యం ఏమిటోనని గ్రామాల్లోని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంపీటీసీ బాధ్యతలను అర్హులైన వారికి ఇంచార్జి అప్పగించి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ సర్పంచ్ వ్యక్తిగత దూషణలు చేయడం మానుకోవాలి

దేవరకొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: మండలంలోని తాటికోల్ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని ఎంపీపీ నల్లగాజు జాన్‌యాదవ్, జెడ్‌పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు శిరం దాస్ కృష్ణయ్య, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో సర్పంచులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ఇసుకకు ఏం సంబంధం అని స్థాయిని మరిచి ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేస్తున్న సర్పంచ్ ధనలక్ష్మీ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేను దూషించే అర్హత ఆమెకు



లేదని ప్రభుత్వం ద్వారా ఇసుక తరలింపుకు అనుమతులు ఉన్నాయని, అనవసరంగా పబ్లిసిటీ కోసమే ఎమ్మెల్యేపై దూషణలు చేస్తుందని తెలిపారు. ధనలక్ష్మీ తప్పుడు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అహర్నిశలు కృషి చేస్తుంటే ఆయనపై విమర్శలు గుప్పించడం సర్పంచ్‌కు తగదన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై పోరాడాలే కానీ తప్పుడు సమాచారంతో దూషణలు సరికాదని హితవు పలికారు. ప్రజల నుంచి విశేష ఆదరణ పొందుతున్న ఎమ్మెల్యేను చూసి ఓర్వలేక రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. సర్పంచి పద్ధతి తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సర్పంచ్ల పోరం అధ్యక్షులు శ్రీనునాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# జర్నలిస్టులపై అట్రాసిటీ కేసు చెల్లదు : హైకోర్టు

ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: విధుల్లో ఉన్న జర్నలిస్టుకి ఎదుటివారు ఏ సామాజిక వర్గమో ఎలా తెలుస్తుంది అని హైకోర్టు ప్రశ్నించింది. ఓ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన పిర్యాదు ఆధారంగా వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు ఎలా నమోదు చేస్తారని పోలీసులను నిలదీసింది. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలంటే పిర్యాదిదారు ఏ సామాజికవర్గానికి చెందినవారో నిందితులకు తెలిసి ఉండాలని, కానీ ప్రస్తుత కేసులో పిర్యాదుదారు కులం గురించి విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు తెలియదని అభిప్రాయపడింది. అందువల్ల జర్నలిస్టులపై ఎస్సీ, ఎస్టీ కేసు చెల్లదని స్పష్టం చేసింది. తమపై ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్3(2)(ఎ) కేసు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ ఇద్దరు జర్నలిస్టులు హైకోర్టును ఆశ్రయించగా, మంగళవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎం. మాన వేంద్రనాథ్ రాయ్ విచారణ తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ..... ఎమ్మెల్యే కంచర్ల



తిప్పర్తి,15ఫిబ్రవరి, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండ నియోజకవర్గంలో నల్లగొండ పట్టణంతో పాటు గ్రామాలలో అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని, అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలో జెడ్పి ఫ్లోర్‌లీడర్ పాశం రామ్‌రెడ్డి, ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి,తిప్పర్తి మండల రైతు బంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్‌తో కలిసి కోటి 20లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని బిసి కాలనీ, చర్చి బజార్, నకిరేకల్‌రోడ్ ,సూకలవారిగూడెం,తిప్పర్తినుండి మర్రిగూడెం బిటి రెన్యూవల్ రోడ్ పనులను ప్రారంభించారు. అనంతరం మర్రిగూడెం మండలంలోని మన ఊరు మనబడి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జెడ్పి ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి, స్థానిక సర్పంచ్ పోకల సతీష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని ప్రతి గ్రామాభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నారని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పేద పిల్లలకు కార్పోరేట్ విద్య అందాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలకు అధిక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అధిక నిధులు కేటాయించి వరాల జల్లు కురిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి తహసీల్దార్ సిహెచ్ కృష్ణయ్య, ఎంపిడివో మహేందర్‌రెడ్డి, ఎంఈవో అరుంధతి, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్,కోఆప్షన్ మెంబర్ మహ్మద్ సోహెల్,



పల్‌రెడ్డి రవిందర్‌రెడ్డి,కొండ స్వరూప,పిఏసిఎస్ చైర్మన్ కందుల లక్ష్మయ్య, రేణుక, పులబట్ల ప్రవీణ్‌కుమార్, జాకటి మోష, వనపర్తి నాగేశ్వర్‌రావు, మర్రి యాదగిరి, గుండెబోయిన సైదులు, నలపరాజు శ్రీనివాస్, మహ్మద్ బాబర్, చెరుకుపల్లి సురేందర్, కిన్నెర రఘువరన్, జాకటి ఆనంద్, గుండబోయిన రామచంద్రం, నాగరాజు, కిన్నెర రవికుమార్, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హాథ్‌సే హాథ్ జోడో యాత్ర

చింతపల్లి.15 ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ హాథ్‌సే హాథ్ జోడో యాత్ర కొనసాగుతోంది.బుధవారం చింతపల్లి మండలంలో మాల్ పట్టణ కేంద్రం,గోడుకొండ్ల, వీటినగర్, మదనపురం వరకు కొనసాగిన యాత్రలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ,రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న బాలునాయక్‌కు గిరిజన సాంప్రదాయ తలపాగాను, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్, నేతలు బిల్యానాయక్, కిషన్ నాయక్, రవినాయక్, ప్రవలిక, నాగభూషణం, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకలు

చింతపల్లి.15 ఫిబ్రవరి,ప్రభాతవార్త: గిరిజనుల ఆరాధ్యదైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి వేడుకల సందర్భంగా బుధవారం మండల పరిధిలోని జర్పుల తండాలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసి గొప్ప వ్యక్తి సేవాలాల్ మహరాజ్‌అని గిరిజనులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నిర్మల రాజు, ఉప సర్పంచ్ దస్రునాయక్, గ్రామ పెద్దలు జైపాల్ నాయక్, నరేష్‌నాయక్, మదనునాయక్, రమేష్‌నాయక్, రత్యనాయక్, చంద్రు నాయక్, వెంకట్రాంనాయక్, గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

బూత్ స్థాయి నుండి బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, శక్తి కేంద్రం ఇంచార్జి పల్లపు బుద్దుడు అన్నారు. మండలలోని వెంబావి గ్రామంలో బూత్ కమిటీ సమావేశాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన బుద్దుని సమక్షంలో నూతన బూత్ స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా పామనగుండ్ల వెంకన్న, ఉపాధ్యక్షులుగా గుండు లింగస్వామి, గుణగంటి రమేష్, కార్యదర్శులుగా సిద్దగోని అశోక్, పామనగుండ్ల యాదగిరిగౌడ్‌లతో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుండే ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే బిజెపి గెలుపు సాధ్యమవుతుందన్నారు. అందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముద్దగోని లింగయ్య, ఒర్సు లింగయ్య, ఒర్సు రాజు, కొండ వెంకటేష్, గురిజ నర్సింహ, అశోక్, కొంపెల్లి శివ, మాదగోని యాదయ్య, పామనగుండ్ల పూర్ణకళ, నర్సింహ,



ఉయ్యాల నరేష్, లింగస్వామి, వెంకన్న, కృష్ణయ్య, ధర్మాంగ, గుండు సతీష్, కొంపెల్లి శ్రీశైలం, పాకాల దినేష్. పాలకూరి వెంకన్న, ఈదుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌కు రూ. 5 లక్షలు మంజూరు

**చిట్యాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



పట్టణంలోని గౌడ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ నిరా ్మణం కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మంజూరు పత్రాన్ని గౌడ సంఘం నాయకులకు బుధవారం అందజేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిలకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర ్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు చిత్రగంటి ప్రవీణ్, సంఘం సభ్యులు రేగులగడ్డ నరసింహ, పంతంగి కరుణాకర్‌గౌడ్, పల్లె శ్రీధర్‌గౌడ్, పబ ్బతి సత్యనారాయణగౌడ్, మారగోని రమేష్‌గౌడ్, కాసుల సత్యనారాయణగౌడ్, పంతంగి వెంకన్నగౌడ్, బొడ్డు లింగయ్యగౌడ్, అంజన్‌కుమార్‌గౌడ్, నేలపట్ల సంతోష్‌గౌడ్‌లు ఉన్నారు.

# గులాబీ జెండాయే అందరికి అండ...

## స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్

**మోతె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



గులాబీ జెండాయే అందరికి అండ అని, ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామ రక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు బుధవారం మోతె మండలంలోని విభళపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు, హుస్సే నాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 కుటుంబాలు మాజీ ఎంపీపీ ఆర్య లింగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రం ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగు తున్నాయన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే దృడ సంకల్పంతో రైతు బందు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీలం సైదులు, మాజీ ఎంపీపీ అరె లింగారెడ్డి, జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నరసింహా రావు, యూత్ అద్యక్షులు పాషా, టీఆర్ఎస్ నాయకులు నవిలే రామకోటి, మిక్కిలినేని సతీష్, మద్ది మధుసుదన్‌రెడ్డి, సర్పంచ్ ఏపూరి వీరస్వామి, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, పల్సు మల్సూర్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, నూకల శ్రీనివాస్‌రెడ్డి, కండక్టర్ వెంకన్న, పురుషోత్తరావు, వాసంశెట్టి రమేస్, వెంకన్న, జాన్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, బొర్రాజు రామకృష్ణ, కొత్తపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రేమ్‌కుమార్ యాదవ్ మృతి

## .... నివాళులర్పించిన దైద రవీందర్

**కేతేపల్లి,15 ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామం యూత్ కాంగ్రెస్ నాయకుడు బయ్యా ప్రేమ్‌కుమార్ యాదవ్ (25) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ ప్రేమ్‌కుమార్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొర్లపాడు మాజి సర్పంచ్ కుమ్మరి నాగయ్య ,కేతపల్లి సర్పంచ్ మాజి జెడ్పిటిసి జటంగి లక్ష్మమ్మ వెంకట్‌నర్సు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీరవోలు ఉపేందం రెడ్డి, బయ్య ముత్తయ్య యాదవ్, ఎన్ఎస్‌యుఐ నకిరేకల్ నియోజక వర్గ ఇన్చార్జ్ అల్లి అంజన్‌కుమార్‌యాదవ్, చెనగోని రాజశేఖర్ గౌడ్, పందిరి సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

## సంకినేని వెంకటేశ్వరరావు

**నూతనకల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రజాగోష బీజేపీ బరోసా కార్నర్ మీటింగ్‌ను బుధవారం మండల కేంద్రంలో శక్తి కేంద్రం ఇంచార్జి కాపా రవికుమార్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని త్వరలోనే ఆ పార్టీకి ప్రజల శర్మ గీతం పాడుతారని అన్నారు. అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత




ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని చేయలేడు కూడా అని వారు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఏమి జరగలేదని నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 284 జయంతి

**కొండమల్లేపల్లి.15 ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



గిరిజనుల ఆరాధ్యదైవం సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు కొండమల్లేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి బుధవారం స్థానిక కొండమల్లేపల్లి మన కార్యాలయం ,మన అందరి కార్యాలయంలో సేవాలాల్‌మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్పవ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి వైస్ ఎంపిపికాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రామవత్ జగన్ నాయక్, ఉప సర్పంచ్ ముడవత్ మంగ్య,ఏకుల సురేష్, ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి.ఖదీర్, యువజన కాంగ్రెస్ నాయకులు రామవత్ సేవనాయక్, పెద్దిసెట్టి మహేందర్,కార్తీక్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులు తప్పక భీమాయోజన చేసుకోవాలి

## మేనేజర్ రమేష్

**మోతె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

బ్యాంకు ఖాతాదారులు తప్పక ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన చేసుకోవాలని ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రమేష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చినరాజ్ తండాకు చెందిన బానోతు శ్రీను అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి రెండు లక్షల భీమా యోజన చెక్కును అందజేశారు. ప్రతి ఒక్కరు తప్పకుండా ప్రధానమంత్రి భీమా జ్యోతి యోజన, వ్యక్తిగత భీమా, ప్రధానబీమా, ప్రధానమంత్రి సురక్షబీమా యోజన ఇన్సూరెన్స్‌లు చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్



తెలిపారు. భీమా చేసుకోవడం వలన మరణాంతం వారికి రెండు లక్షల రూపాయలు వస్తాయని, భీమా యోజనను బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్యాష్ ఇంచార్జ్ సందీప్, ఎఫ్ఓఎస్ కాంపాటి శ్రీను, లాల్ తండా మీనీ బ్యాంక్ శ్రీను, లాల్ తండా సర్పంచ్ బానోతు వెంకన్న, ఉపసర్పంచ్ బానోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

**ఆలేరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ఆలేరు మండల కేంద్రంలోని టంగుటూరు గ్రామానికి చెందిన దూసరి శ్రీనివాస్‌గౌడ్ (44) ఈ నెల 4వ తేదీన తాడి చెట్టు నుండి పడగా తీవ్ర గాయాల కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు అని స్థానికులు తెలిపారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**తుర్కపల్లి, ప్రభాతవార్త:**



క్రీడలు ఎంతో అవసరం అని, క్రీడలలో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తుర్కపల్లి గ్రామశివారులో గ్రామంలో మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని, దానిలో భాగంగానే గ్రామంలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడల వల్ల యువతలో స్ఫూర్తి నింపుతూ శారీర దాడుర్యం పెంపొందించుటకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ బిక్కునాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ యువనేత గట్టు తేజస్వీ, నిఖిల్, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, సత్యనారాయణ, వెన్నుకుర్చీ రామ్మోహన్‌శర్మ, సురేష్, ఎస్సై రాఘవేందర్‌గౌడ్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కో.ఆప్షన్ రైహామత్‌షరీఫ్, యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ సభ్యత్వ భీమా చెక్ అందించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

**వలిగొండ, ప్రభాతవార్త :**



వలిగొండ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గొలుసుల సమ్మయ్య కొంతకాలం క్రితం మూసీ నదిలో పడి మృతిచెందగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ఉండగా మంజూరు అయిన భీమా చెక్కును భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి బుధవారం క్యాంపు కార్యాలయంలో మృతుని భార్య గొలుసుల అంజమ్మకు రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి అయిటిపాముల రవీంద్ర, గూడు శేఖర్‌రెడ్డి, గొలుసుల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**మోత్కూర్ ప్రభాతవార్త:**

మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. విద్యార్థులకు ఉదయం 8:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున బుధవారం నుండి ప్రతి విద్యార్థికి అల్పాహారం అందించడం కోసం రూ.15 చొప్పున కేటాయించడం జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.అగ్గిరాములు, స్వచ్ఛంద కార్యకర్త కురుమేటి యాదయ్య, ఉపాధ్యాఉలు సిహెచ్ స్వప్న, పి.కృషన, వి.నరేష్, టి.ఉప్పలయ్య, కె.రామానుమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ నింపిన జోడోయాత్ర

**గుండాల ప్రభాతవార్త:**





పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో మండలంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్ర కాంగ్రెస్ కార్యకర్తలలో జోష్ నింపింది. ఇటీవల మండలంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు పర్యటించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో ప్రభుత్వం వైఫల్యం చెందిందని కళ్ళకు కట్టినట్లు వివరించడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని బండ కొత్తపల్లి గ్రామం నుంచి ప్రారంభమైన జోడోయాత్రలో పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోకవర్గ ఇంచార్జి బీర్ల ఐలయ్య, పిసిసి సభ్యుల అండెం సంజీవరెడ్డి సారధ్యంలో పల్లె పల్లెలో నిర్వహించి పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రధానంగా మండలంలోని పెద్ద పడిశాల, తురకలశాపురం, గుండాల, మాసాపల్లి, సీతారాంపురం, వెల్మజాల, కోమ్మాయి పల్లి, అనంతారం, మరిపడిగ, బండకొత్తపల్లి గ్రామాల్లో ప్రజలు భారీ సంక్యలో హాజరై కాంగ్రెస్ నేతలకు డప్పు చప్పుల నడుమ మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు కళ్ళకు కట్టినట్లు ప్రసంగాలు చేయడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పండించిన పత్తి పంటతో పాటు ఇతర పంటలు అమ్ముకోవడానికి బక్కజిక్కిన బక్క రైతులు పడుతున్న వ్యథలపై నేతల ప్రసంగాలు కొనసాగడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కలిగించింది. ఐదు రోజులపాటు మండలంలో నిర్వహించిన పాదయాత్రతో గల్లి గల్లినా కాంగ్రెస్ శ్రేణులు పర్యటించడంతో మరోమారు కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త జోష్ కనిపించింది. ప్రధానంగా రుణమాఫీ, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అద్వాన్మైన రోడ్ల పరిస్థితిపై వివరించడంతోపాటు స్థానికంగా నెలకొన్న మౌలిక సమస్యలను నేతలు ఎండగట్టడంతో ప్రజల నుంచి హర్షాధికేతనాల వ్యక్తం అయ్యాయి. ప్రధానంగా గొల్ల కురుమలు, గీతా కార్మికులు, ఒగ్గు కళాకారులు, డప్పు కళాకారులు, కోలాటాల నడుబ జోడో పాదయాత్ర కొనసాగడంతో కార్యకర్తలను ఊర్రూతలను ఊగించారు. ఏ గ్రామంలోనైన పాదయాత్ర నిర్వమించే ముందే గ్రామదేవతలకు మొక్కులు చెల్లించి కాంగ్రెస్ నేతలు యాత్రను ప్రారంభించడంతో ప్రజల నుంచి అపూర్వ స్పందన ఇవచినంది. నేతలందరూ ఒకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా కల్పించడంతో గుండాల మండలంలోని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం లభించింది. ఇదే ఐక్యతను మునుముందు కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని బాహాటంగా కింది స్థాయి కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటి గుండాల మండలంలో చతుకులబడ్డ కాంగ్రెస్ శ్రేణులకు ఇటీవల నిర్వహించిన జోడోపాదయాత్రలు కొండంత భరోసా కలిగించింది.

# పశుమిత్రులకు గౌరవ వేతనం ఇవ్వాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

పశుమిత్రులకు గౌరవ వేతనం ఇవ్వాలని, పశుమిత్రుల జిల్లా యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి బోగభాగ్య డిమాండ్ చేశారు. పశుమిత్రుల కనీస వేతన సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 22న జరిగే ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో తుర్కపల్లి పశుమిత్రుల సంఘం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా సంఘం జిల్లా కార్యదిర్శ గోద భాగ్యహాజరై మాట్లాడుతూ .. తెలంగాణ పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తన్న పశుమిత్రులకు వేతనం నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశువైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న పేరుతో జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు చేస్తున్నా ఎలాంటి పారితోషకం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం పని చేయించుకుంటుందని తెలియజేశారు. తుర్కపల్లి పశుమిత్రల నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా కానుగంటి లలిత, గుగులోతు కావ్య, ఉపాధ్యక్షులుగా కొడాలి సుమలత, కోశాదికారిగా పిడుగు శ్రీలత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిట ఈసభ్యులు




పోతరాజు జహంగీర్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య మద్దతు తెలియజేశారు. అసుమిత్రల సంఘం మండల నాయకులు గుంటి మాధవి, కోట అనురాధ, పెండ్లి ఉమా, గుండెబోయిన లావణ్య, బర్మా మమత, కసరబోయిన బాలలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సగెం గ్రామంలో కల్తీ పాల వ్యాపారం

**వలిగొండ, ప్రభాతవార్త :**



రసాయనాలతో కృత్రిమ పాలలకల్తి పాలు తయారు చేస్తున్న తయారీ దారునిపై కేసు నమోదు అయిన సంఘటన మండలంలోని సంగెం గ్రామంలో చోటు చేసుకుంది. బుధవారం భువనగిరి ఎస్ఓటి పోలీసులు పట్టుకుని స్థానిక పోలీసులకు స్వాధీన పరిచారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సంగంకు చెందిన కొలను జంగారెడ్డి పాల వ్యాపారి రసాయన పదార్ధాలతో కల్తీ పాలను తయారుచేసి హైదరాబాద్‌లోని హోటల్లకు విక్రయిస్తుంటాడు. కల్తీ పాలు తయారుచేస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు భువనగిరి ఎస్ఓటి పోలీసులు దాడి నిర్వహించారు. జంగారెడ్డి వద్ద నుండి 100 లీటర్ల కల్తీ పాలు, హైడ్రోజన్ పెరాక్సైడ్ 200 ఎంఎల్, 12 ప్యాకెట్ల పాలపొడి స్వాధీనం చేసుకుని స్థానిక పోలీసులకు అపగించారు. పంచనామా నిర్వహించి జంగారెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

## మార్కెట్ పాలక మండలం స్టడీ టూర్

**వలిగొండ, ప్రభాతవార్త :**

తమిళనాడు ప్రాంతంలోని మార్కెట్‌లో నూతనంగా అవలంభిస్తున్న వివిధ పంటలపై కొత్త పద్ధతులను అద్యయనం చేసేందుకు వలిగొండ మార్కెట్ చైర్మన్ కొసపూరి కవిత రాములు ఆధ్వర్యంలో బుధవారం స్టడీ టూర్ ఏర్పటు చేసి ప్రారంభించారు. ఈ సందరభంగా ఆమె మాట్లాడుతూ .. తమిళనాడు ప్రాంతంలోని వివిధ పంటల సాగులో అక్కడి రైతులు వినూత్నమైన పద్దతులు అవలంభిస్తున్నారని, ధర కూడా ఆశించిన రీతిలో అక్కడి రైతులు పొందుతున్నారని, తమిళనాడు ప్రాంతాన్ని సందర్శించడానికి స్టడీ టూర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్‌లు బండ ఉపేందర్‌రెడ్డి, బొడ్డు ఆల్లయ్య, ఎలిమినేటి సత్యనారాయణ, పోలేపాక సత్యనారాయణ, సింగనబోయిన దశరథ, ముదిరెడ్డి సంజీవరెడ్డి, మెలిగే రమేష్‌వరమ్మ, ఆనంద్‌రాము, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు చౌక్కా ధరించను

## -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*




మూడున్నర కోట్ల ప్రజల అకాంక్షలకు అనుగుణంగా సకల జనుల రాజ్యాధికార చైతన్య మిత్ర పేరుతో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానికంగా విలేకర్లతో అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ అకాంక్షలు రైతుల సమస్యలు విస్మరించి రాజకీయ పార్టీగా మారిందన్నారు. పొట్టదశలో ఉన్న పొలాలు దెబ్బతింటున్నప్పటికీ విద్యుత్ కోతలతో పాటు వారబంధీ విధానం అమలు చేయడం సరైంది కాదన్నారు. రుణమాఫీ, దళిబంధు, స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తీరే వరకు చౌక్కా ధరించనని ప్రకటించారు. రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజలే పరిపాలకులు కావాలన్న కాంక్షతో ముందుకు సాగుతామన్నారు. పన్ను భారంతో పేదలు పేదరికంలో మగ్గుతున్నారని పేర్కొన్నారు. సకల జనులు రాజ్యాధికారం చేపట్టే విధంగా పనితీరు ఉంటుందని అగస్టు 15న పూర్తి రాజకీయ పార్టీగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనార్టీల అభివృద్ధి భాగస్వామ్యం కోసం 119 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌గౌడ్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

*సూర్యాపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాల్లో 2 లక్షల రూపాయలను ఒకే విడతలో మాఫీ చేయడం జరుగుతుందని, సొంత ఇంటి స్థలం ఉన్న పేదవారికి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల సాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సూర్యాపేట మండలంలోని దాస్ తండా నుండి శాంతినగర్, లక్ష్మీ తండా మీదుగా రాజ్ నాయక్ తండా వరకు పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా పటేల్ రమేస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగా కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టమని ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు దరావత్ వెంకన్ననాయక్, బాలెంల గ్రామ సర్పంచ్ రామసాని రమేష్‌నాయుడు, మాజీ సర్పంచ్ మారిపల్లి ప్రభాకర్, నాయకులు పాలవరపు వేణు, రవినాయక్, పెద్ద పాండు కౌన్సిలర్ షఫీ ఉల్లా, చొక్కయ్యగౌడ్, పరుశరాములు, గోపాల్‌రెడ్డి, స్వామి నాయుడు, షారుక్, ఉపేందర్, శ్రీకాంత్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీరాజ్ పనులపై అవగాహన లేని ఏఈ యశ్వంత్‌పై సభ్యుల ఆగ్రహం

*మర్రిగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మండలంలో ఆయా గ్రామాలకు ప్రభుత్వం నుండి మంజూరైన పంచాయితీరాజ్ పనులపై అవగాహన, పర్యవేక్షణ లేకుండా విధులు నిర్వహిస్తున్న పిఆర్‌ఏఈ యశ్వంత్‌పై సభ్యులతో పాటు ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్‌లు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండలసర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసి పాశం సురేందర్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి ఆయా శాఖల అధికారులతో గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సభలో వెల్లడించారు. పంచాయితీరాజ్ శాఖ నుండి ప్రతి గ్రామానికి మంజూరైన పనులను సభ్యులు, సర్పంచ్‌లు అడిగినప్పటికీ కూడా వివరాలు తెలియపర్చకపోవడంతో అవగాహన లేకుండా డీఈ, ఏఈలు విధులు నిర్వహించడం భాధ్యతారహితంగా ఉంటుందని సభలో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఇటీవల సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన సమయంలో పిఆర్‌ఏఈ యశ్వంత్ కనీసం ఏ గ్రామంలో కూడా పనులపై పర్యవేక్షణ చేపట్టలేదని, సదరు పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఏఈపై చర్యలు తీసుకోవాలని సభలో వెల్లడించారు. యరుగండ్లపల్లి గ్రామంలో బస్టాప్ నుండి కాకులవరం మోహన్‌రెడ్డి ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్డు మధ్యలో వేసిన డివైడర్‌ను తొలగించాలని గ్రామపంచాయితీ పాలకవర్గం ఎంపిపికి వినతిపత్రం సమర్పించారు. వెంటనే తొలగించాల్సిందిగా ఎంపిపి ఏఈకు ఆదేశాలు జారీ చేశారు. అయితే పిఆర్‌ఏఈ మర్రిగూడ, తమ్మడపల్లి, యరుగండ్లపల్లి తదితర గ్రామాల్లో సీసీ పనులు చేపట్టిన సమయంలో గైర్హాజరవుతూ పర్సంటేజిలకే పరిమితమయ్యారని పలువురు వాపోయారు. వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరా క్రాంతి పథకంలో నకిలీ సంతకాలతో స్త్రీనిధి నుండి మంజూరైన లక్షలాది రూపాయలను స్వాహా చేశారంటూ అంతంపేట ఎంపిటిసి బంతీలాల్ సభలో పేర్కొన్నారు. అదే విధంగా నామాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెట్ల కిందనే చదువులు అనే శీర్షికన ప్రభాతవార్తలో వచ్చిన కథనానికి జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి స్పందించారు. గతంలో అదనపు గదుల నిర్మాణానికి మంజూరైన 20 లక్షలు గది నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపకపోవడంతో నిధులు వెనుదిరిగి పోయాయని ఆయన సభలో వెల్లడించారు. ఇందుకు కారణం ఎంఈవో గురువారావు పూర్తి నిర్లక్ష్యమేనని సభలో గుసగసలాడుకుంటున్నారు. వారం రోజుల్లోగా ఐసిడిఎస్ పరిధిలో 65 సంవత్సరాలు నిండి విధులు నిర్వహిస్తున్న ఆయాలను, టీచర్లను గుర్తించి నివేదిక సమర్పించాలని ఎంపిపి సూపర్‌వైజర్ పద్మను కోరారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల బిల్లులు రాలేదని శివన్నగూడ సర్పంచ్ చిట్యాల సబిత వెల్లడించారు. దళిత కులానికి చెందిన ఒంటరి మహిళ నక్కా రాములమ్మ రూ. 10 వేలు విద్యుత్ బిల్లు రావడంతో సభలో విద్యుత్‌శాఖ అధికారుల పనితీరుపై విమర్శలు రావడంతో సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ యాకూబ్, డిటి తారకరామన్, ఏవో స్పందన, డాక్టర్ పాల్, ఆర్అండ్‌బి ఏఈ అనిత, ఉద్యానవనశాఖ అధికారి శ్వేత, ఎంఈవో గురవారావు, డాక్టర్ శంకర్, ఐకెపి కిషన్, వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.




# గొడవతో నాకు సంబంధం లేదు: జిల్లా కార్యదర్శి సైదులు

*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన గొడవకు నాకు ఎలాంటి సంబంధం లేదని, పార్టీ సస్పెన్షన్ తమకు వర్తించదని ఎంపిటిసిలఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సైదులు అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఇటీవల కార్యాలయంలో జరిగిన గొడవలో తమ ప్రమేయం లేనప్పటికీ డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ తనను సస్పెండ్ చేయడాన్ని ఖండించారు. గొడవ జరిగిన రోజు నేను మా సమీప బంధువు గృహ ప్రవేశానికి హాజరైనట్లు పేర్కొన్నారు. గొడవలో పాల్గొన్న వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వని అధ్యక్షులు ఘటన ప్రదేశంలోని లేని నన్ను సస్పెండ్ చేయడం కక్ష పూరితమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, నాయకులు నాగునాయక్, మహమ్మద్ గౌస్, కిషన్‌నాయక్, నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల స్ఫూర్తి ప్రధాత సంత్‌సేవాలాల్

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

ప్రకృతి జీవన విధానం, పశుసంపదను మిలితం చేసిన గొప్ప వ్యక్తి శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ అని మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు. శ్రీ సంత్‌సేవాలాల్ 284 జయంతిని పురస్కరించుకొని



బుధవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజన అశ్రమ పాఠశాలలో నిర్వహించిన భోగ్ బండార్‌లో పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ సంచార జీవనం గడిపే బంజారాలను ఐక్యం చేసి ఒకే చోట జీవింప చేసిన స్ఫూర్తి ప్రధాత సంత్ సేవాలాల్ అన్నారు. ప్రకృతిని కాపాడుతూ పశు సంపదను పెంపొందిస్తూ పూర్వీకులను అరాధించే సంస్కృతిని అచరించే విధంగా బంజారా జాతికి మార్గదర్శనం చేశారన్నారు. నిత్య బ్రహ్మచారిగా మహోన్నత లక్ష్యంతో సంచార జీవనం గడుపుతూ బంజారాల అచార వ్యవహార సాంప్రదాయాలను ప్రబోధించినందున సంత్(పవిత్రమైన వ్యక్తిత్వం కలిగిన వారు)గా కొనియాబడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముజుబుద్దీన్, రాజారత్నం, సక్రునాయక్, కృష్ణకాంత్‌నాయక్, బాలునాయక్, సేవాలాల్ జయంతి కన్వీనర్ ముడావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు 5వేల పెన్షన్ ఇవ్వాలి : బంటు



*మిర్యాలగూడ అర్బన్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మాజీ ఎంపి ధర్మభిక్షం 101వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో గీత పనివారల సంఘం అధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గౌడ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం యాద్గార్‌పల్లి సొసైటికి 10 ఎకరాల భూమి కేటాయించాలని, గీత కార్మికులకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, మృతులకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డివిజన్ అధ్యక్షులు రాయికింది సైదులు, సొసైటి అధ్యక్షులు గువ్వల అంజయ్య, రామస్వామి, మట్టయ్య,చిన్నవెంకటయ్య, అశాలు, సైదులు, రాములు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటుపడిన..ముగ్గురు దొంగలు అరెస్ట్

### - 5 ద్విచక్రవాహనాలు స్వాధీనం: సిఐ సురేష్

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

జల్సాలకు అలవాటు పడి ద్విచక్రవాహనాలు చోరీకి పాల్పడుతున్న ముగ్గురు దొంగలను మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ టూటౌన్ సిఐ నిగిడాల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన అవిరెండ్ల శశిప్రితం, పాతులోతు గౌతమ్, సకినాల మణిదీప్‌లు అనే ముగ్గురు ద్విచక్రవాహనాలను దొంగిలించే వారు. జల్సాల కోసం వాటి నెంబర్ ప్లేట్లు మార్చి తక్కువ ధరకు ఇతరులకు అమ్మే వారు. బుధవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పారిపోయందుకు యత్నించగా పట్టుకున్నట్లు తెలిపారు. విచారణలో వారి వద్ద ఐదు ద్విచక్రవాహనాలతో పాటు ఒక



సెల్ ఫోను సాద్వీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ సుమారు 1లక్ష 85వేలు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లులున్నారు.

## అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించడంతో పాటు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యనందించే అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనీలోని మిని అంగన్‌వాడీ కేంద్రాన్ని జడ్‌పిటిసి ధానావత్ భారతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన పాటించి సక్రమ పర్యవేక్షణలో లబ్దిదారులకు నాణ్యమైన, మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి , ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఫరీదాబేదం, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, శైజల, పడిశెల సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసంత్‌సేవాలాల్ జయంతి

*త్రిపురారం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



బంజారాల అరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు లావూరి వెంకన్ననాయక్ మాట్లాడుతూ బంజారాలు మంచిమార్గంలో నడిచేందుకు సేవాలాల్ చూపిన మార్గం అదర్శనీయమన్నారు. బంజారాలు విద్య, ఉద్యోగాల రంగాల్లో రాణించడమే అయనకు ఘననివాళులన్నారు. ఈ కార్యక్రమంలో బంజార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, శంకర్‌నాయక్, సుజాత, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అంజమ్మ, సైదులు, శ్రీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

*శాలిగౌరారం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మండలంలోని పంచాయితీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడిగా కెఎన్ చారి, సిహెచ్. అశోక్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. నరేందర్, ఉపాధ్యక్షుడిగా రేణుక, కోశాధికారిగా సయ్యద్ జాన్‌గా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, ఎంపీవో సుధాకర్ అభినందించారు.

## నేడు ఎమ్మెల్యే కిషోర్ రాక

*శాలిగౌరారం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలోని శివ మహాదేవ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలకు గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ రానున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బొమ్మగాని ధర్మభిక్షం 101 జయంతి

*మర్రిగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపి, ఎమ్మెల్యే ప్రజల మనిషి, అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతిని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అయితగోని జంగయ్యగౌడ్, మండల గౌరవ అధ్యక్షులు ఎరుకల యాదయ్యగౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు ఆకుల రఘురామయ్య, బాణాల కృపాచారి, రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*నిడమనూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన గాదె కృష్ణ రమణ దంపతుల చిన్న కుమారుడు హేమంత్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ శోభన్‌బాబు తక్షణ సహాయం కింద బుధవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో తమ ఫౌండేషన్ ద్వారా తగు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శేఖర్, గ్రామస్తులు, బోరుగొర్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*నిడమనూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

అనుముల మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బుధవారం ఎస్ఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది సదరు ట్రాక్టర్లను పట్టుబడి చేసి ట్రాక్టర్ డ్రైవర్లు సండ్రాల్ల సైదులు, కాంసాని సైదులు, చుక్క మహేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పారదర్శకంగా కొనసాగిన దేహదారుడ్య పరీక్షలు

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుడ్య పరీక్షలను జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి పి. శబరీష్ పర్యవేక్షణలో నిర్వహించారు. మొదటి రోజు బుధవారం నిర్వహించిన పరీక్షల్లో 600 మందికి అభ్యర్థులకు గాను 468 మంది హాజరు కాగా వీరిలో 106 మంది దేహదారుడ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. 132 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినట్లు తెలిపారు. గ్రౌండ్‌లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యం

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*




పట్టణంలో వాడవాడలా బిజెపి పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్‌లు అన్నారు. బుధవారం స్థానిక హనుమాన్‌పేటలో శక్తి కేంద్రం ఇంచార్జ్ పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పటి వరకు నిర్మించలేదని, రైతు రుణమాఫి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, సహప్రముక్ సత్యప్రసాద్, వెంకట్‌రెడ్డి , ఉమ, ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్, రవి, కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట నుండి శ్రీశైలంకు ప్రత్యేక బస్సులు

*సూర్యాపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట డిపో నుండి శ్రీశైలంకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సురేందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు మరియు 9:30 గంటలకు సూర్యాపేట బస్టాండ్ నుండి బయలుదేరనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వివాహాది శుభకార్యాములకు, విహారయాత్రలకు ఆర్టీసీ 10శాతం రాయితీతో ఆగస్టు నెల వరకు బుక్ చేసుకొనే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పండుగకు పకడ్బందీగా ఏర్పాట్లు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పానగల్‌లో గల ఛాయా, పచ్చల సోమేశ్వరాలయం వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి తెలిపారు. మరో రెండు రోజుల్లో మహా శివరాత్రి పండుగ ఉన్నందున మున్సిపల్ కమీషనర్ తన సిబ్బందితో కలిసి అక్కడ చేపట్టిన పనులను బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్ సెంటర్ నుండి ఛాయా, పచ్చల సోమేశ్వరాలయం వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, వాటితో పాటు పానగల్ కట్టపైన కూడా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విధిగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పానగల్ సెంటర్ నుండి దేవాలయాల వరకు ఉన్న నాలుగు పార్కింగ్ ప్రాంతాలను శుభ్రం చేస్తూ అక్కడ కూడా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయాల ఆర్చి నుండి లోపలి వరకు మొక్కలను నాటాలని, కోనేరు, పరిస ప్రాంతల్లో శుభ్రం చేస్తూ కోనేరులో వాటర్ ఫిల్లింగ్ చేయాలని, అదే విధంగా



దేవాలయిలను పూలతో అలంకరించాలని సూచించారు. ఆయన వెంట డీఈలు వెంకన్న, నరసింహారెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, ఎసిపి నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా, శంకర్, హరితహారం, శానిటరీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన మహిళ కళాశాల హిస్టరీ విద్యార్థులు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని బుధవారం నాడు హైద్రాబాద్ చెందిన రాజాబహదూర్ వెంకటరామిరెడ్డి మహిళా కళాశాల హిస్టరీ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రొఫెసర్ డాక్టర్ హేమ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సందర్శించారు. బుద్ధవనం చేరుకున్న వీరికి బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జీ శ్యాంసుందర్‌రావు ఆధ్వర ్యంలో సిబ్బంది ఘనస్వాగతం పలికారు. వీరు బుద్ధపాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధచరితవనం, జాతకవనం, స్థూపవనం, ధ్యానవనం సందర్శించిన తరువాత మహాస్థూపంలోని సమావేశ మందిరంలో కొద్దిసేపు ధ్యానం చేశారు. వీరికి బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జ్, కళాశాల అధ్యయన కమిటీ సభ్యులు





శ్యాంసుందర్‌రావు, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను, బౌద్ధ చారిత్రక వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇంత అద్భుతంగా బుద్ధవనంను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన తెలంగాణ టూరిజాన్ని , బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్యకు అభినందనలు తెలిపారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియంని సందర్శించారు. వీరితో పాటు కళాశాల ఫ్యాకల్టీ అనూష తదితరులు ఉన్నారు.

# కంటి వెలుగు ప్రతిష్టాత్మకమైనది : ఎంపిపి అనురాధ

పెద్దవూర, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):



రాష్ట్రంలో కంటి వెలుగు ప్రతిష్టాత్మకమైన కార్య క్రమమని ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అన్నారు. బుధవార మండలంలోని పులిచర్ల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి సైదమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని అన్నారు. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం 2వ విడత కంటివెలుగు సాగుతుందని తెలిపారు. కంటి వెలుగు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించడమే కంటి వెలుగు లక్ష్యమని ప్రతి గ్రామంలో శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేవసాని లక్ష్మి, ఉపసర్పంచ్ చిరంజీవి, కుంటిగొర్ల నాగరాజు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు రవినాయక్, ఏఎన్ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన బడ్జెట్ సమావేశాలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితిపై సీఎం కెసిఆర్ ప్రసంగంలో సమగ్ర సమాచారం లభించిందన్నారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా సీఎం కెసిఆర్ దేశంలో నెలకొన్న పరిస్థితులను వివరించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చాలా స్పష్టంగా మాట్లాడారన్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు బాగుపడాలి అన్నా, వ్యవసాయ రంగం పునర్జీవం పొందాలన్నా కెసిఆర్ మార్గంలో నడవాలని దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన పథకాలను అమలు చేసి ముఖ్యమంత్రి కెసిఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. సెస్‌ల పేరుతో దేశ ంలో రూ. 20 లక్షల కోట్లు వసూలు చేసిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎప్పుడు ఏమి మాట్లాడుతాడో ఆయనకే తెలియదన్నారు. ఆయన వ్యాఖ్యలు పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# సభ్యత్వ నమోదు

నాంపల్లి ,ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో బుధవారం జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు గ్రంధాలయాల మీద అవగాహన కలి ్పంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయాలను ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డికి ఉపసర్పంచ్ ఎస్‌కె అస్రాఫ్ చాంద్ గారికి సభ్యత్వ నమోదు రశీదులు అందజేశారు. ఈ సందర ్భంగా ముఖ్య అతిథులను శాఖ గ్రంధాలయ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంధాలయ ఇంచార్జి కుసుమశ్రీ, గాదెపాక మారయ్య, సత్తార్, వార్డు సభ్యులు, యువజన సంఘాలు, యువకులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మందు బాబులకు అడ్డగా పార్కులు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):

పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచవలసిన పార్కులు మందు బాబులకు అడ్డ ాలుగా మారుతున్నాయి. హైలాన్‌కాలనీలోని ఎస్‌బిఐ బ్యాంక్ పార్కు మందు బాబులకు అడ్డగా మారడంతో నిత్యం బ్యాంక్ పనిమీద వచ్చే ఖాతాదారులకు మందు సీసాలు, తినిపారేసిన విస్తరాకులు, గ్లాసులు దర్శనం ఇస్తున్నాయి. ప్రధాన డ్యాం ప్రక్కనే ఉన్న పార్కులో ఇటువంటి అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్న ప్రధాన డ్యాం భద్రత సిబ్బంది, డ్యాం నిర్వాహణ అధికారులు, పోలీసులు ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. నందికొండలోని నెహ్రూ పార్కు లాంచీస్టేషన్ పార్కులపై ఎన్ ఎస్‌పి అధికారుల నిర్వాహణ లేకపోవడంతో పార్కులు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యాటక ప్రాంతమైన నందికొండకు వచ్చే పర్యాటకులకు స్వేద తీర్చుకునేలా పార్కులను అభివృద్ధిపర్చి, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర ్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు.

# పాదయాత్ర బృందానికి ఘనస్వాగతం

డిండి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని శ్రీశైల పాదయాత్ర బృందం 14 మందితో శ్రీశైల క్షేత్రానికి మంగళవారం రోజున సాయంత్రం పాదయాత్ర చేస్తూ వెళ్తున్న సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గిరమోని శ్రీను, రూ.3వేలను, అదేవిధంగా కటికర్ల లింగమయ్య రూ.మూడువేల నగదును పాదయాత్ర బృందానికి అందజేశారు.

# మనఊరు మన బడి మోడల్ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్



కట్టంగూర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

మన ఊరు మన బడి,మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీలోని ప్రాథమక పాఠశాల, గార్లబాయిగూడెంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.మన ఊరు మన బడి,మన బస్తీ మన బడి కార్యక్రమంలో పాఠశాలలకు టాయిలెట్‌లు,ఫర్నీచర్,పెయింటింగ్,రిపేర్ లు,ప్రహరీ గోడ తదితర మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో కల్పించిన మౌలిక వసతులు జిల్లా కలెక్టర్ పరిశీలించి బెంచీలు పూర్తిస్థాయిలో రాలేదని,వెంటనే సమకూర్చు కోవాలని ఆదేశించారు. వంటగదిలో అంగన్‌వాడీ సెంటర్ నిర్వహించడం గమనించి వంట గదికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. గార్లబాయిగూడెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తోపాటు మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల విద్యాధికారి మేక నాగయ్య, ఆయా గ్రామాల సర్పంచులు బొల్లెద్దు ప్రియాంకగణేష్, బోడ సరితాయాదగిరి, ఎస్ఎంసి

# డిండి సమగ్రాభివృద్ధికి కృషి

*డిండి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



డిండి పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో మిషన్ భగీరథ పథకం ద్వారా మంజూరైన ఒక లక్ష ఇరవై వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణమునకు హైస్కూల్ వెనకాల భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సహకారంతో డిండి పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో డిండి మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, జడ్‌పిహెచ్ఎస్ ఎస్ఎంసి చైర్మన్ భూషిపాక రామస్వామి, ఎంపీపీఎస్ ఎస్ఎంసి చైర్మన్ బద్దెల తిరుపతయ్య, వార్డ్ సభ్యులు నిరంజన్, బిఆర్ఎస్ నాయకులు గుర్రం రాములు, ఎం.ఏ.కలీం, గుర్రం సురేష్, ప్రమీల, బాసీత్, గొడుగు శ్రీశైలం, బాలయ్య, సాలయ్య, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి : జడ్పీటిసి

*కట్టంగూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కలిమెర రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన లేడీస్ ఎంపోరియంను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, వల్లపు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాడిపశువులను కాపాడుకోవాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



పాడిపశువులైన ఆవులు, గేదెలను గర్భకోశ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు గాను పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చికిత్స కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి ఒడల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నెమ్మాని గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమాన్ని డివిఏహెచ్ఓ డా॥యాదగిరి, స్థానిక సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డిలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా డివిఏహెచ్ఓ మాట్లాడుతూ పశువులకు పశుగ్రాసాన్ని తయారుచేసుకోవడంవల్ల పౌష్టిక గ్రాసం అందజేయాలని సూచించారు. గ్రామంలోని మొత్తం 34 మంది లబ్దిదారులకు చెందిన 40 గేదెలు, 30 ఆవులకు చికిత్స చేయడం జరిగిందని పశువైద్యాధికారి ఎ.రవి తెలిపారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ అల్లుగుబెల్లి అనంతరెడ్డి, ఉపసర్పంచ్ యాదయ్య, కార్యదర్శి రాజిరెడ్డి, పశువైద్యులు డా॥రవికుమార్, జ్యోత్స్న, విఎల్ఓ సుజాత, విఏ అనిత, గోపాలమిత్ర రమేశ్, అశ్విన్, రాయజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెవైఎం మండలశాఖ అధ్యక్షునిగా బసవోజు వినోద్

*కట్టంగూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

భారతీయ జనతాపార్టీ యువమోర్చ అధ్యక్షునిగా మండలకేంద్రానికి చెందిన బసవోజు వినోద్‌ను నియమిస్తూ బిజెపి మండలశాఖ అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన చేతులమీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బసవోజు వినోద మాట్లాడుతూ మండలంలో పెద్దఎత్తున్న యువతను సమీకరించి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో చేపట్టిన పథకాలను ఇంటింటికి తిరిగి తెలియజేయడం జరుగుతుందన్నారు. బిజెపి బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని చెప్పారు. ఈసందర్భంగా తనపై ఎంతో నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన బిజెపి జిల్లా కార్యదర్శి మండల వెంకన్నకు, యువమోర్చ జిల్లా అధ్యక్షులు ఐతరాజు సిద్ధూ, జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నూకల సుధాకర్‌రెడ్డి, తండు సైదులుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



కంటైనర్ లారీ ఢీకొట్టడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం నార్కట్‌పల్లి శివారులో గల నల్లగొండ ఫ్లైఓవర్ చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెఎఫ్‌సిలో పని చేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మోటకొండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన కోట్ల మహేశ్ రెడ్డి తన బ్రాంచ్‌లో పని చేస్తున్న సహ ఉద్యోగి దొన్న అశోక్ కుమార్ (28) నల్లగొండ బ్రాంచ్ మేనేజర్ , శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం, ఎన్ ఎన్ కాలనీకి చెందిన వారితో కలిసి పని మీద నల్లగొండ నుండి హైద్రాబాదుకు మంగళవారం వెళ్ళి బుధవారం హైద్రాబాదునుండి నల్లగొండకు దొన్న అశక్షక్ కుమార్ తన టివిఎస్ స్కూటీ టిఎస్079ఎఫ్‌వై7441 పై వస్తుండగా ఫ్లైఓవర్ దిగుతుండగా న్కాట్‌పల్లి నుండి నల్లగొండ వైపు అతి వేగంగా వెళుతున్న హెచ్ఆర్56బి2635 నంబర్ గల కంటైనర్ లారీ డ్రైవర్ అజాగ్రత్తగా వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టగా స్కూటీతో సహ రోడ్డుపై పడగానే కంటైనర్ అతని తల పై నుండి వెళ్ళడంతో హెల్మెట్ ఉన్నప్పటికీ తల పగిలి మెదడు రడ్డుపై పడి తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతి చెందనట్లు స్థానిక ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు. మహేశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 30 ఏళ్ళ కల నెరవేరింది

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



త వినతిని మన్నించి అడిగిన వెంటనే స్థాణిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అభివృద్ధి పనులను చేపట్టి 30 ఏళ్ళుగా తమ కాలనీలో సిసి రోడ్డు వేయించడానికి పూనుకుని తమ 30 ఏళ్ళ కలను నెవేర్చాలరని కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలోని బిసి కాలనీలో అడిగిన వెంటనే 40 లక్షల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించడమే కాకుండా అది పూర్తి కవస్తుందని దీనికి కాలనీ ప్రజలతో పాటు తాము కూడా ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, వార్డు సభ్యులు చాంద్ పాషా , అజీజ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ

*తిరుమలగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

2024 సంవత్సరంలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంకెనపెల్లి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. 80 నుండి 100 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యను పాదయాత్రలో రేవంత్‌రెడ్డికి విన్నవిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని, మహిళలకు సిలిండర్ రూ. 500లకు అందజేస్తామని, ఎన్నో ఏళ్ల నుండి అమలు కాకుండా ఉన్న పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, ఎల్‌బినగర్ నియోజకవర్గ ఇంచార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి, దయాసాగర్, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*చింతలపాలెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు షేక్ ఆలేసైదా కుమారుడు రఫీ వివాహ రిసెప్షన్ వేడుకల్లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం పాల్గొని పెళ్లి కుమారుడికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు జడ్పీటీసీ చింతారెడ్డి చంద్రకళ నివాసం ముందు చింత్రాల గ్రామ పెద్దలు, నాయకులతో కలిసి ఆ గ్రామ శివరాత్రి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైదిరెడ్డి, పుష్పజాన్, నన్నే బుజ్జి, ఇస్మాయిల్, దాదా, బుడే, బసి ్వరెడ్డి, నర్సింహారెడ్డి, పరిసర గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి రూ. 78 వేలు ఆర్థిక సహాయం

*హుజూర్‌నగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

పూర్వ విద్యార్థులంతా కలిసి ఒక కుటుంబాన్ని ఆదుకున్న సంఘటన పట్టణంలో జరిగింది. 1998-99 విద్యా స ంవత్సరంలో తమతో పాటు చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదివిన గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు శివ ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబానికి రూ. 78 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య వాణికి చైతన్య పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి యల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సులువ శ్రీను, కొండేటి శ్రీనివాస్, ఇస్మాయిల్, పాఠశాల సిబ్బంది అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రజకుల అభివృద్ది సీఎం కెసిఆర్‌తోనే సాధ్యం

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే రజకుల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో రూ. 57 లక్షలతో బీసీ సంక్షేమ శాఖ, రజక ఫెడరేషన్ సమన్వయంతో పట్టణంలోని 28వ వార్డులో బెంగుళూరు తరహా ఆధునిక ధోభీఘాట్‌ను ప్రారంభించి మాట్లాడారు. రజకులు మురికి కాలువలో బట్టలు ఉతికి ఆనారోగ్యానికి గురి కాకుండా ఆర్థికంగా బలోపేతానికై ముఖ్యమంత్రి కెసిఆర్ బెంగుళూరు తరహాలో ఆధునిక ధోబీఘాట్ నిర్మానం 100 శాతం సబ్సిడీతో నిర్మించడంతో పాటు లక్ష మందికికి పైగా నెలకు 250 ఉచిత విద్యుత్ యూనిట్‌లను అందించడం అభినందనీయమన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఆరెంజ్ బస్

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

కట్టెల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆరెంజ్ ట్రావెల్ బస్సు అతివేగంగా వెనుక నుండి ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట మండలం కొమ్మాయిగూడె ం గ్రామానికి చెందిన మచ్చ వెంకటేశం బుధవారం మండలంలోని ఆరెగూడెం గ్రామం నుండి ట్రాక్టర్‌లో కట్టెల లోడ్‌తో గ్రామం నుండి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు వెళ్తున్నాడు. మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోకి రాగానే తెల్లవారుజామున విజయవాడ నుండి హైదరాబాద్ వైపుకు వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సును డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యంగా నడిపి ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. ట్రాక్టర్ డ్రైవర్ మచ్చ వెంకటేశం(42) తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుమారుడు మల్లేష్



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి. ట్రాక్టర్ ట్రక్కులోని కట్టెలు జాతీయ రహదారిపై పడడంతో సుమారు రెండు కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు, జీఎంఆర్ సిబ్బంది రోడ్డుపై పడిన కట్టెలను పక్కకు తీయించి ట్రాఫిక్‌ను నియ ంత్రించారు.

## రికార్డులను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

నడిగూడెం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం జడ్పీ సీఈవో జి. సురేష్ తనిఖీ చేశారు. వివిధ పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సెంట్రల్ సర్వీసెస్ ఆఫీసర్స్ ట్రైనింగ్‌లో భాగంగా శ్రీరంగాపురం గ్రామపంచాయితీలో సౌకర్యాలను పరిశీలించారు. పలువురు ట్రైనింగ్ నిమిత్తం గ్రామానికి వస్తున్న నేపథ్యంలో సౌకర్యాల విషయమై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, సర్పంచ్ నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే : గూడూరు నారాయణరెడ్డి

బీబీనగర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

రానున్న ఎన్నికల్లో తెలంగాణలో, దేశంలో బిజెపి ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ప్రజాగోస బిజెపి బరోసా శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశం గూడూరు గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ బోయపల్లి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం, దళిత బంధు పథకాలు అమలు చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంత వరకు ఇవ్వలేదని, రైతు బంధు పథకం పేరుతో రైతులకు వచ్చే సబ్సిడీ పథకాలను తీసేసి ప్రజలను మోసం చేస్తుందన్నారు. అరకొర ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తూ నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, రాష్ట్రంలో బస్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యులను నిరుపేదలుగా మారుస్తుందని, విద్య, వైద్య రంగాల్లో కేసిఆర్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందేమి లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల తెలంగాణాగా మార్చి కేసిఆర్ ప్రజలను మోసం చేస్తుందని, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కాంట్రాక్టర్లను కేసిఆర్ న్యాయం చేశాడే తప్పా ప్రజలకు న్యాయం జరుగలేదని, భువనగిరి. అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిందేమి లేదని, బస్వాపురం ప్రాజెక్టులో భూములు, ఇండ్లు



కోల్పోయిన వారికి న్యాయం జరగాలని పోరాడానని, కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే ఇప్పటి నుండే ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ముప్పె సత్యనారాయణరెడ్డి, నక్కిర్తి మురళి, బండిరాల అశోక్, పొట్లోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం జంగారెడ్డి, తరుణ్‌రెడ్డి, ధర్మ బస్వారెడ్డి, ముస్కె సుధాకర్‌రెడ్డి, యాదిరెడ్డి, మట్ట గణేష్, నరురి భిక్షపతి, బోయపల్లి ధర్మేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేశం, యాదమ్మ, వెంకటమ్మ, రాజమని, వెంకటమ్మ, అండాలు తదితరులున్నారు.

## చిన్నకొండూరులో దివీస్ ఉచిత వైద్య శిబిరం



చౌటుప్పల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు శశిధర్ ఆధ్వర్యంలో 257 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించి దివీస్ యాజమాన్యం సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నగేష్, ఆర్. అంజయ్య, బక్క శ్రీనాథ్, బి.శ్రుత్, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఘనంగా ధర్మభిక్షం జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షం అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్‌లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతి వేడుకలను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పంజాల నర్సయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మారగోని అశోక్, బత్తుల శ్రీశైలం, బొంగు జంగయ్యగౌడ్, మునుకుంట్ల ఎల్లయ్య, తోర్పునూరి మల్లేశం, చింతకింది అంజయ్య, ఈడుగు శ్రీనివాస్‌గౌడ్, మల్లేబోయిన లక్ష్మయ్య, మునుకుంట్ల జంగయ్య, మునుకుంట్ల సత్యనారాయణ, బొడిగె బాలక్రిష్ణ, సుర్వి నర్సింహా, అంతటి బాలరాజు, సందగళ్ల సతీష్, ఎడ్ల నర్సింహా, ఉప్పాగుల నాగరాజు, శెవ్వగోని మహేష్, టి.లింగస్వామి, బస్సుల యాదయ్య, సందగళ్ల కిరణ్, నందగిరి సాయి, నాగరాజు, చింతకింది శ్యామ్ తదితరులున్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షం శత జయంతి త్సవాల సందర్భంగా సిపిఐ మండల



కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ధర్మభిక్షం చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నీళ్ల లింగస్వామి, రొండి నర్సింహా, కొండూరు వెంకటేశం, దాసరి అంజయ్య, బద్దుల సుధాకర్ యాదవ్, పి.శేఖర్, టంగుటూరి రాములు, గుండెబోయిన భాస్కర్, నందగిరి మహేష్, ఉబ్బు దర్శన్ తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ఎంపి ధర్మభిక్షం జయంతి వేడుకలు



సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతి వేడుకలను గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబుకు ఎదురొడ్డి రజాకార్లను ఎదురించిన ఘనత ధర్మభిక్షంకే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పందుల యాదగిరి, సుర్వి యాదయ్య, వీరమల్ల వెంకటేశం, పాలకుర్ల యాదయ్య, పాలకూర్ల గిరి, సతీష్, నీళ్ల గాలయ్య, గంగాపురం శ్రీరాములు, మొగుదాల సత్తయ్య, నీళ్ల యాదయ్య, సుర్వి నర్సింహా, వీరమల్ల జంగయ్య, వీరమల్ల కార్తీక్, వీరమల్ల యాదయ్య, చంద్రయ్య, మల్లేశం, ఆటిపాముల అంజయ్య, యాదయ్య, రఘు, వెంకటేశం, సాయిలు, సాయి, నర్సింహా తదితరులున్నారు.

## నూతన పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని తహాశీల్దార్‌కు వినతి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 255లో ఖబ్జాలో ఉన్న ఉండి, పాత పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్న తమకు ధరణి సైట్‌లో నమోదు చేసి నూతన పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని కోరుతూ బాధిత రైతులు బుధవారం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చిలువేరు అంజయ్య, నర్సింహా, రాములు, అంజయ్య, సోమయ్య, భిక్షమయ్య తదితరులున్నారు.

## పెరిక కులస్తుల ఆర్థిక సాయం అందజేత

రాజాపేట(ప్రభాతవార్త):



రాజాపేట గ్రామానికి చెందిన వరిమల్ల విట్టలయ్య మరనించగా కుటుంబానికి బుధవారం పెరిక కుల సంఘం తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం అంది ంచారు. ఈ కార్యక్రమ ంలో సోమసాని రాజమల్లయ్య, అకిరెడ్డి నరసయ్య, సందెల వెంకటేశం, బెడిదె రాజయ్య, బెడిదె వీరేశం, చింతం వేణు, బేలే నవీన్ పాల్గొని పరామర్శించారు.

# రాజాపేట నుండి యాదాద్రి రోడ్డుని వెంటనే పునరుద్ధరించాలి

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం నుండి యాదాద్రి దేవస్థానం వరకు ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని దీంతో వాహనదారులకు ద్విచక్ర వాహనాలకు నిత్యం ప్రమాదాలకు గురి అవుతూ ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దౌర్భాగ్యం ఏర్పడింది. రాజాపేట మండలం సిపిఐ శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. బుధవారం కాల్వపల్లి వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడారు. స్థానిక రాజాపేట మండల పిహెచ్సి సెంటర్ నుండి ఎమర్జెన్సీ సమయంలో అంబులెన్స్ వెళ్లడానికి గుంతలుగా ఉన్న రోడ్డు మర్గాన రెండు మూడు గంటల అదనపు సమయంలో పడడంతో ప్రాణాలు మార్గమధ్యంలోనే పోతున్నాయి. కావున ప్రజల రవాణా సౌకర్యం కొరకు వెంటనే రాజాపేట నుంచి వయా, కాలువపెల్లి, పొట్టిమరి ఉన్న గుంతలను లేదా రోడ్డు వెంటనే పునరుద్ధరించాలి లేదంటే కొత్త రోడ్డు వేయగలరని స్థానిక అధికారులను, ప్రజా ప్రతినిధులను రాజాపేట సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అసిస్టెంట్ సెక్రటరీ ఇంజ హేమలత, కాకల ఐలయ్య, మంగ, ఐలయ్య, గుజ్జాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రఘునాధపురంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపూర్ గ్రామంలో తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 15 రోజుల పాటు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. కాబటిటన గ్రామంలో ప్రజలందరూ దీనిని వినియోగించుకోగలరని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి వైద్యులను పంపించి అక్కడే కంటి పరీక్షలు చేపించి అవసరమైన వారికి కళ్ళజోడు అందించడం అనేది పేద ప్రజల పట్ల వారికి ఉన్నటువంటి సహృదయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలేరు నియోజకవర్గంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగడానికి సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫన గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఎంపీపీ గోపగాని బాలమణి, యాదగిరిగౌడ్ గ్రామసర్పంచ్ గాడి పెల్లి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణన కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, మండల కోశాధికారి కటకం స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు కొండంరాజు కటకం వెంకటేశం, చెన్న నరసింహారావు, కటకం చిన్న వెంకటేష్, ఎంగాలదాస్ వెంకటేష్, వార్డ్ మెంబర్లు బింగి పాండు, కటకం పెంటమ్మ, బత్యం బాలమణి, సిద్ధి రాములు, కలకుంట కరుణాకర్, బత్తం బాలరాజు, పులి నవీన్, మార్క శివ గౌడ్, ఇతర వైద్యాధికారులు, ఆశ వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కంటివెలుగును సందర్శించిన రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ప్రభాతవార్త :**

నచ్చన్ ఎల్లాపూర్‌లో ఉపాధిహామీ పథకంలో నిర్మిస్తున్న ఫిష్‌పాండ్ పనులను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి బైక్‌మీద ప్రయాణించి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చేపల పెంపకం మంచి లాభ దాయకమని అన్నారు. ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చేపల పెంపకాన్ని నిర్వహిస్తున్న రైతుకు శ్రీనిధి సహకారం ద్వారా 50,000 రూపాయల ప్రోత్సాహకం చెక్కును అందించారు. అనంతరం మద్దిపడగలోని పల్లె ప్రకృతి వనాలు, పునఃరావాస ఇళ్ల నిర్మాణం పనులు, నర్సరీలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీలలో మంచి మంచి మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు గంగన్న, పిడి విజయలక్ష్మి, ఎంపిడివో లింబాద్రి, ఎంపివో వెంకటేశ్వర్లు, ఏపివో జయదేవ్, టిఎలు కాంతారావు, సుభాష్, గణేష్, కార్యదర్శి మనోజ్, ఎఫ్ఎ కమలాకర్, ఐకెపి ఏపిఎం రాజారాం, గ్రామస్థులు కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# చౌకధరల దుకాణంలో ఆకస్మిక తనిఖీలు

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి తనూజ బుధవారం రోజు (25 నెంబర్) చౌకధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌకధరల దుకాణాల్లో లబ్ధిదారులకు అందుతున్న సేవలు, తూకము, బయోమెట్రిక్ యంత్రాల పనితీరును పరిశీలించారు. వినియోగదారులకు అందుతున్న సేవలను ఆరాతీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో నిబంధనల ప్రకారం బయెమెట్రిక్ విధానం, ఐరిష్, మాస్టర్స్ స్టాకు సంబంధిత వివరాలను డీలర్ నారాయణరెడ్డిను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల సేవల సూచిక బోర్డును పరిశీలించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెవెంట డిటి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బాబుసింగ్, ప్రకాష్,రమేష్‌లు ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

**ముధోల్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్ర భుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న వి ద్యార్థుల కోసం సాయం త్రం సమయంలో అల్పా హారం అందిస్తుంది. బుధ వారం ముధోల్ మండ లంలోని ముచ్కల్ ప్రభు త్వ ఉన్నత పాఠ శాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మండల విద్యాధికారి జి.మైసాజీ ప్రారంభించారు. ప్రతీరోజు అల్పాహారంతో పాటు ఒక అరటిపండు సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో విద్యార్థికి అల్పాహారం కొరకు రూ.15 ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాటుచేయడం పట్ల పోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఇబ్బందులకు దృష్టిలో పెట్టుకుని అల్పాహారం అందించడం అభినంద నీయమన్నారు. ఇందులో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపిక

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



కతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం లబ్ద్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ కార్యాయల ఆవరణలో తహశీల్దార్ అశోక్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం డ్రా పద్దతిలో రిజర్వేషన్ల వారిగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, ఉప సర్పంచు ఎండి.దస్తగిరి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు విషయంలో తమకు ఇండ్లు లభించకపోవడంపై అసంతృపితతో కొంత మంది మహిళలు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

## -మంచిర్యాల డిపో మేనేజర్ రవీంద్రనాథ్

**మంచిర్యాల, ప్రభాతవార్త**

శివరాత్రి సందర్భంగా మన మంచిర్యాల ఆర్టీసీ డిపో నుండి వేళల జాతర కాళేశ్వరంకు ఈ నెల తేదీ 17 నుండి 20 వరకు ప్రత్యేక బస్‌లు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్‌ల టికెట్ ధరల వివరాలు మంచిర్యాల నుండి వేలాలకు పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40, మంచిర్యాల నుండి కాళేశ్వరంకు పెద్దవారికి రూ.120, పిల్లలకు రూ.60, శ్రీరాంపూర్ నుండి వేలాలకు పెద్దవారికి రూ.60, పిల్లలకు రూ.30, చెన్నూరు నుండి వేలాలకు పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40, చెన్నూరు నుండి కాళేశ్వరంకు పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40 నిర్ణయించారు.

# కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌లను సద్వినియోగం చేసుకోండి

**ఖానాపూర్(దస్తురాబాద్), ప్రభాతవార్త :**

దస్తురాబాద్ మండలంలోని గొడిసిర్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు కార్యక్రమం సిఎస్‌సి సెంటర్ నిర్వాహకులు సింహరాజుల వెంకటరమణ చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఒడిసె పోసవ్వ, ఉప సర్పంచ్ ఒడిసె మాణిక్యరావు, పంచాయతీ సెక్రటరీ జాడి సౌమ్య, కారోబార్ ముప్పిడి రామన్న, గొడిసిర్యాల గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఒక కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆరోగ్యభీమా వర్తిస్తుందని సింహరాజుల వెంకటరమణ తెలిపారు. ఆరోగ్యశ్రీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ స్కీమ్ అయిన ఆయుష్మాన్ భారత్‌లో విలీనం అయిందని, తెల్లరేషన్‌కార్డులు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈకెవైసి చేసుకోవాలని, ఈకెవైసి పూర్తి చేసుకున్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు ఇది ఒక మంచి అవకాశమని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం 8096761268 నెంబరులో సంప్రదించాలని అన్నారు.

# మహాశివరాత్రికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

**ఖానాపూర్, ప్రభాతవార్త :**

ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని పరమ పావని గో దావరి తీరాన శనివారం రోజున జరిగే మహాశివరాత్రికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని హిం దూ ఉత్సవ సమితి అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, ఇతర సభ్యులు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు చేయడానికి గోదావరి నదికి వస్తుంటారు. కావున గోదావరి నది వద్ద ఉన్న 3 పుష్కర ఘాట్లతో పాటు నది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అదేవిధంగా పిల్లల స్నానం కొరకు జల్లు స్నానం అందుబాటులో ఉంచాలని, గోదావరి నది తీరాన విద్యుత్, తాగునీరు సౌకర్యంతో పాటు ఒక వైద్య బృంధాన్ని కూడా గోదావరికి వచ్చే భక్తులకు అందుబాటులో ఉంచాలని కోరారు. గోదావరి నది వద్ద ఎలాంటి అవాంచనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. వీటికి మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ సానుకూలంగా స్పందించి గోదావరికి వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని అన్నారు. హిందూ ఉత్సవ సమితఇ ఆధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు బండారి కిశోర్, డిఆర్‌బిఎస్ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, కౌట మహేష్, సభ్యులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

**....... ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

కొండమల్లేపల్లి,15ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం ఆయన కొండమల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన నందిని రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు.రుచికరమైన , నాణ్యమైన వంటకాలను కష్టమర్లకు అందించాలని రెస్టారెంట్ యాజమాన్యానికి సూచించారు. పట్టణ ప్రజలకు సౌకర్యంవంతమైన రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని, ప్రజలకు అందుబాటు ధరలలో విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్‌పిటి సలహాదారుడు పసునూరి యుగందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఆరెకంటి రాములు, ముడవత్ పాండు, రమావత్ తులిసిరామ్, బొడ్డుపల్లి కృష్ణ, ముక్కమల్ల సాయన్న, రమావత్ శివ, రెస్టారెండ్ నిర్వాహకులు రాజు ,తదితరులు పాల్గొన్నారు.



# తిదేడు సర్పంచ్ అక్రమ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ నాయకుల ధర్నా

చింతపల్లి.15 ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

తిదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారంటూ నిరసన తెలుపుతూ చింతపల్లి పోలీస్ స్టేషన్‌ముందు బుధవారం కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు.తీదేడు గ్రామంలో సర్వే నెంబర్ 206లో గల భూమిని భూమి యజమాని కండె మణెమ్మ,రామయ్య జ్ఞాపకార్థంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తీదేడు గ్రామానికి చెందిన సందే లక్ష్మయ్య తన సొంత ప్లాట్‌ను పార్టీ వార్డు సభ్యులకు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఆ గ్రామ సర్పంచ్ ,వార్డు సభ్యులు పార్టీ కార్యాలయ నిర్మాణానికి పనులు చేస్తుండగా బుధవారం అకారణంగా ఎటువంటి ఫిర్యాదు లేకుండా తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డిని, వార్డు సభ్యులు సందే లక్ష్మయ్య,పార్టీ కార్యకర్తలను చింతపల్లి ఎస్ఐ అరెస్టుచేసి తీసుకెళ్లారని వారు ఆరోపించారు.విషయం తెలుసుకున్న దేవరకొండ మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హుటాహుటిన చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.ఒక గ్రామ ప్రథమ పౌరుడు అని చూడకుండా అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్యఅని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ పార్టీకార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడితే సహించేది లేదని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఆయన వెంట నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ బిల్యానాయక్, రవి నాయక్, చింతపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, తీదేడు గ్రా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ సెంటర్‌ల పర్యవేక్షణ మెరుగు పరచాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా**

నల్గొండ, (ప్రభాతవార్త) :



అంగన్‌వాడీ సెంటర్‌ల పర్యవేక్షణ మెరుగుపరచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. బుధవారం మహిళా, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ .. పిల్లల బరువు, పిల్లల యొక్క పోషణ స్థాయి గురించి చర్చించారు. అంగన్‌వాడీ సెంటర్ క్షేత్ర స్థాయి పర్యవేక్షణ గురించి చర్చించారు. అంగన్‌వాడీ సెంటర్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ గురించి చర్చించారు. శిశువుల పర్యవేక్షణ మెరుగుపరచాలని తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుభద్ర, ప్రాజెక్టుల సీడీపీవోలు, ఏసీడీపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు మీద నుండి పడి గీతకార్మికుడు మృతి

శాలిగౌరారం, (ప్రభాతవార్త) :



శాలిగౌరారం మండలం ఉట్కూరు గ్రామంలో గీత కార్మికుడు బొమ్మగాని లింగయ్య ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి పడి మృతిచెందాడు. రోజు వారీ మాదిరిగానే బుధవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కిన లింగయ్య ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టుపై నుండి కింద పడడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

# స్వామికళ్యాణమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:



అనుముల మండలం పేరూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ స్వయంభూసోమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పోస్టర్‌ను ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, పోషం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, దొరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐ అంజనేయులు, రామలింగయ్య, రవినాయక్, రాములు, నాగరాజు, రావులపాటి వెంకటయ్య, శోభన్‌బాబు, దేవాలయ ఈవో వెంకటరమణ, అలయ ధర్మకర్త భాస్కర్‌రావు, యదవల్లి శంకర్, గార్లపాటి ఎల్లయ్య, నిరంజన్, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అల్పాహారాన్ని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈఅవకాశాన్ని ఉపయోగించు కొని విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందజేస్తూ అదనంగా 10వ తగతి విద్యార్థుల కోసం ఈకార్య క్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి రాజరమేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణలో సబ్బండ కులాల వాటా ఎంత

**: డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు విశారధన్ మహారాజ్**

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:

తెచ్చుకున్న తెలంగాణలో సబ్బంద కులాల వాటా ఎంత అని ప్రశ్నించడానికే పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రను చేపట్టినట్లుగా డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహారాజ్ అన్నారు. మంగళ వారం రాత్రి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర హాలియా పట్టణానికి చేరుకున్న సందర్భంగా శిలాఫలకం, డీఎస్‌పీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిపీఠం ఎక్కింది రెడ్డి, వెలమ కులస్తులేనని వందకు వందిమంది లేని అగ్రకుల దొరలు తెలంగాణను ఎలుతున్నారిన అవేదన వ్యక్తం చేశారు. నూటికి 90 శాతం ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఈరాష్ట్రాన్ని పరిపాలించాలని అట్టడుగు వర్గాలను అధికారంలోకి తీసుకువచ్చే వరకు తమ పోరాటం అగదని స్పష్టం చేశారు. సబ్బండ కులాల అందరం కలిసి మన ఓట్లు మనం వేసుకొని మన రాజ్యాన్ని సాధించుకుందామని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కోరారు. కార్యక్రమంలో తరారి రాంబాబు, అంతయ్యయాదవ్, కాకునూరి నారాయణగౌడ్, బాబురావునాయక్, బందిలి పెదసైదులు, బాలరాజు యాదవ్, కట్టెబోయిన అనిల్‌కుమార్, చెరుపల్లి ముత్యాలు, కృష్ణ, సురభి రాంబాబు, రామలింగయ్య, దుండిగల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# హాథ్‌సే హాథ్ జోడో యాత్ర

**....పాల్గొన్న ఎంపిపి రేఖ శ్రీదర్‌రెడ్డి**

కొండమల్లేపల్లి.15 ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



ఏఐసిసి అధినేత రాహుల్‌గాంధీ తలపెటిన భారత్‌జోడో యాత్రలో భాగంగా మాల్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధవారం హాథ్‌సే హాథ్ జోడో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి వైస్ ఎంపిపికాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రామవత్ జగన్ నాయక్, ఉప సర్పంచ్‌లు ముడవత్ మంగ్య,ఏకుల సురేష్, ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి.ఖదీర్, యువజన కాంగ్రెస్ నాయకులు రామవత్ సేవానాయక్, పెద్దిసెట్టి మహేందర్, కార్తీక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మృత దేహం లభ్యం

చింతపల్లి.15 ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలం గొడకొండ రిజర్వాయర్ పక్కన బుధవారం అనుమానాస్పదంగా మృత దేహం కనిపించింది. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం తాటికోలు గ్రామానికి చెందిన తాండ్ర శ్రీను(22) గత త10రోజుల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇంటినుండి వెళ్లిపోయాడని,కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకి లభించలేదని తెలిపారు. గొడకొండ రిజర్వాయర్ పక్కన ఒక మృతదేహం అనుమానాస్పదంగా కనిపించిందని అన్నెపాక యేసు శ్రీను సోదరుడు రమేష్‌కు ఫోన్‌చేసి తెలపడంతో రమేష్ అక్కడికి చేరుకుని చూడగా మృతదేహం తన తమ్ముడిదేనని తెలిపినట్లు పోలీసులు తెలిపారు. తన తమ్ముడి మృతి పై ఎలాంటి సందేహాలు లేవని,మృతుడు శ్రీను సోదరుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా పారువేట

**కళాకారుల వేషధారుణ, నృత్య ప్రదర్శనలు**

అర్వపల్లి, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త):

శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పారువేట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవాలయాల్లో విష్ణు సహస్రనామ పారాయణం, సహస్ర నామార్చన కార్యక్రమం నిర్వహించారు.





# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి - కలెక్టర్

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



అధికారుల దృష్టికి వచ్చి ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వెంటనే పరిష్కరించడంతో పాటు ఆరష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి అవి అందరికీ ఉపయోగపడేలా చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండలంలో ఆయన ఆకస్మిక పర్యటన నిర్వహించి పలు గ్రామాలలో జరుగుతున్న అభజవద్ధి కార్యక్రమాలను, మోడల పాఠశాలలను, తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అవసరమైన చోట పాటించవలసిన సూచనలను అందజేశారు.మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో మోడల్ పాఠశాలలుగా ఇటీవలి రూపుదిద్దుకున్న నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎల్లారెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాధిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు.మన ఊరు మన బడి,మన బడి మన బస్తీ లో కల్పించిన సదుపాయాల నిర్వహణ ఇలాగే కొనసాగాలని , విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.అదే విధంగా ఈ పాఠశాలల్లో ఉన్న పాత ఫర్నీచర్‌ను సమీపంతోని అవసరమైన పాఠశాలలకు తరలించాలని సూచించారు.అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంను ఆయన సందర్శించి ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌లు, దరఖాస్తుల పరిష్కారం, సమస్యలపై సమీక్ష నిర్వహించారు.ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి పధకం లేబర్ టర్నోవర్, బృమత్ పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలుపై సమీక్ష నిర్వహించారు.మండలంలో మొత్తం 5 బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయవలసిఉండగా కేవలం రెండు మాత్రమే ఏర్పాటు కాగా మిగతా వాటిని కూడా త్వరగా స్థలాలు గుర్తించి ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకం లేడర్ టర్నోట్‌ను 50 కు పెచాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని తనిఖీ చేశారు.చుట్టూ ప్రాంటేషన్ చేసి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని ఎంపిడిఓకు సూచించారు.కార్యక్రమాలలో ఎంపిడిఓ యాదగిరి గౌడ్, తహశీల్దార్ సైదులు, ఎంఈఓ నర్సింహ్మా,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్లె ప్రజానీకానికి అందని ఆరోగ్య సేవలు

### -పురిటినొప్పులతో వచ్చే గర్భిణీలకు పట్టని పుట్టెడు కష్టలు

### -నేటి మంత్రి పర్యటనలో నైన గుండాల పిహెచ్‌సికి రూపురేకలు మారేనా

*గుండాల, ప్రభాతవార్త :*

వసతులు కరువాయి... సేవలు బరువాయ్యి గ్రామీణ పల్లె ప్రజా నీకనికి ప్రభుత్వ ఆరోగ్య వైద్య సేవలు అందని ద్రాక్షల తయారయ్యాయి. జిల్లా మారుమూల ప్రాంతమైన గుండాల మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సేవలు ఎత్తేసారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేకపోవడంతో కన్నుల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలు పుట్టెడు కష్టాలు పడుతున్నారు. గుండాల మండల కేంద్రానికి ఏటు 50 కీలో మీటర్ల దూరం వెళితే తప్ప పురిటి నొప్పులతో వచ్చే తల్లులకు పుట్టెడు కష్టాలు తప్పడం లేదు ప్రమాదవ శాత్తు ఎటువంటి రోడ్డు ప్రమాదలకు గురైన అత్యవసర సమయంలో సరైన వసతులు అందక క్షతగాత్రులు ప్రాణాలు కోల్పోతున్న ఈ ప్రాంథంలో పోకోల్లాలుగా ఉన్నాయి. మండలంలో 31,385 మంది జనాభా కలిగి ఉన్న గుండాల మండలంలో ఏకైకా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుండాల మండల కేంద్రంలోనే ఉంది. వస్తవంగా ఈ పిహెచ్‌సీలో 33 పోస్టులు ఉండగా కేవలం 14 మంది సిబ్బందితోనే కాలం వెల్లదీయ్యాల్సిన దుస్టితి దాపురించిన కనీకరం చూపే నాదుడే కరువాయ్యారు. ఇందులో ఇద్దరు సిబ్బంది ఇతర ప్రాంతంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. ఫలితంగా ప్రస్తుతం 17 మంది సిబ్బంది పోస్టులు కలిగ ఉండడంతో పిహెచ్‌సితో వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించ లేక పోతున్నారు. గుండాల ప్రజలు అత్యవసర సమయంలో వైద్య సేవలు పొందలంటే భువనగిరి, హైదరాబాద్, వరంగల్, జనగామ. తిరుమలగిరి వంటి పట్టణలకు వెళ్లి వైద్య సేవలు పొందాల్సిన నెలకొంది. ప్రభుత్వం ఒక వైపు పల్లె ప్రజా నీకనికి అందుబాటులో మెరుగైన వైద్య సేవలు నిర్వహించడానికి పీహెచ్‌సీల స్తాయిని పెంచుతూ నూతన వరవడికకు శ్రీకారం చుట్టింది. అదె గుండాల మండల కేంద్రం మాత్రం స్థానిక పిహెచ్‌సీలో ఉన్న 24 గంటల వైద్య సేవలను ఎత్తివేయడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి పెంచలేకపోతున్నారు. ఫలితంగా కనీసం పీహెచ్‌సీలో టైఫడ్, మలేరియా, బోదకలు, లెప్రాసి, ఎయిడ్స్ వంటి వ్యాధులకు పరీక్షలకు ల్యాబ్ పరీక్షలు వసతులు సైతం ఈ పీహెచ్‌సీలో అంతంత మాత్రమే. నేడు ఆలేరు నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనతో అయిన గుండాల పీహెచ్‌సీ స్థాయి పెరగడంతో పాటు ఇందులోని సిబ్బంది ఖళీలను ఏ మేరకు భర్తీ చేస్తారో వెచిచూడాల్సిందే. నిత్యం వైద్య ఆరోగ్య సేవల కోసం పుట్టెడు కష్టాలు పడుతున్న గుండాల పల్లె ప్రజానికని మెరుగైన వైద్య సేవలు అందేలా స్థానిక ప్రజాప్రతినిదులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తీసుకుని పోయ్యి మండలంలో శిధిల అవస్థలో ఉన్న సబ్ సెంటర్లకు పక్క భవనలు మంజూరి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాద్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని భవానినగర్‌లో సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మహాబోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ సర్కార్ గిరిజనుల ఆరాధ్య దైవమైన స ంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారకంగా నిర్వహిస్తుందన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బ ందీగా అమలు చేస్తుందన్నారు. తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించి గిరిజనులకు రాజ్యాధికారంలో కీలక భాగస్వామ్యం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. బంజారాలకు స్ఫూర్తిప్రధాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి విశ్వవ్యాప్తంగా ఉన్న బంజారాలకు వారు చేసిన కృషిన, విశ్వవ్యాప్తంగా ఉన్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని గుర్తు చేశారు. ఈ క్యాక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, గిరిజన నాయకులు హాజీ నాయక్, భూక్యా హనుమా, శివాజినాయక్, భూక్యా హనుమానాయక్, మాలోతు సైదానాయక్, నందులాల్, శరన్, గుగులోతు శ్రీను, పద్మ, కోటియా, రాజు, రఘు, రాము, జగ్గూ, భావ్‌సింగ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, సంఘ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శివాలయంలో ఉత్సవాలు ప్రారంభం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు బుధవారం ప్రారంభం అయ్యాయి. స్మార్త ఆగమ శాస్త్ర పద్ధతిలో స్వస్తివాచనంతో ఉత్సవాలకు అర్యకులు, వేదపండితులు శ్రీకారం చుట్టారు. ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఇంచార్జ్ ఈవో రామకృష్ణారావులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజలుగా అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, ఇఓ నరేందర్‌రెడ్డిల ఆధ్వరయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి శ్రీ లింగ బస్వేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు అర్చకులు శేఖర్ పంతులు, ఆలయ పూజారులు రామ్‌సింగ్, పుణ్యసింగ్‌ల నేతృత్వంలో నిర్వహించిన కల్యాణ వేడుకలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఆర్డిఓ ఎంవి. భూపాల్‌రెడ్డిలు పాల్గొని స్వయంగా స్వామి వారి పల్లకి సేవ చేస్తూ మండపం వద్ద తరలించి స్వామి వారి కల్యాణ వేడుకలను భక్తి శ్రద్దలతో తిలకించారు. అంతకు ముందు అర్చకులు స్వామి వారి ఎదుర్కొళ్లు అమ్మవారులకు ప్రత్యేక బోనాలు సమరిపంచి స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే శ్రీ లింగ బసవేశ్వర స్వామి దేవాలయం ప్రసిద్ధి చెందిన దేవాలయమని, గిరిజన భక్తులు వేల సంక్యలో ఈ ఉత్సవాలకు తరలి వస్తారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్రహ్మోత్సవాలు పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ ్బ యాదవ్, ఇఓ నరేంర్‌రెడ్డి, ధర్మకర్తలు గొరుకంటి ముత్యాలు, బద్దం అంజయ్య, యారబోతు భాస్కర్, బొమ్మగోని అంజమ్మ, చంద్రయ్య,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, నాయకులు తోర్పునూరి శేఖర్‌గౌడ్, బుర్రి బాలచందర్‌గౌడ్, తలబోయిన నిఖిల్ యాదవ్, వేణు, సందగిరా రవిశేఖర్ పాల్గొన్నారు.

